18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
బుధవారం | 25 డిసెంబర్ 2024 | పేజీలు 10

## ప్రేమ, కరుణ, శాంతికి ప్రతిరూపం క్రిస్మస్ : మంత్రి మండిపల్లి



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** సంతోషంగా ఉండటం అంటేనే క్రిస్మస్‌కు గుర్తు అని, ప్రతి ఒక్కరు క్రీస్తు తత్వాన్ని అనుసరించాలని, ప్రేమను పంచి, పగను తుంచాలని క్రీస్తు సూక్తిని పాటించాలని చిత్తూరు జిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్రరవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్షమాగుణం గల నేత ముఖ్యమంత్రి అని కొనియాడారు. గత ప్రభుత్వం మైనార్టీలకు రూ.5కోట్ల ఖర్చు చేస్తే మా ప్రభుత్వ హయాంలో రూ.70కోట్ల ఖర్చు చేశామన్నారు. మైనార్టీలు, క్రిస్టియన్స్ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. క్రైస్తవుల ఆర్థికాభివృద్ధికి స్వయం ఉపాధి రుణాలు అందించిన, అందిస్తున్న ఏకైక ప్రభుత్వం చంద్రబాబు ప్రభుత్వమేనని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పర్వదినం క్రిస్ మస్ అని అన్నారు. దైవ కుమారుడి త్యాగాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టు కోవాలన్నారు. లోక రక్షకుడైన ఏసు ప్రభువు రాష్ట్ర ప్రజల అందరి పైన తన చల్లని దీవెనలు అందించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులకు మంత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# చిత్తూరు పార్లమెంట్ పురోభివృద్ధే ఎంపీ దగ్గుమళ్ల లక్ష్యం

**పల్లె ప్రాంతాల ప్రగతికి 4.71 కోట్లఎంపీ నిధులు కేటాయింపు**



- గ్రామీణ ప్రాంతాలలో శరవేగంగా సాగుతున్న సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణపు పనులు
- పాకాల రైల్వే డిపో ఏర్పాటుతో మారనున్న చిత్తూరు పార్లమెంటు రూపురేఖలు
- ఎంఎస్ఎంఈల ద్వారా యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విధేయుడుగా.. ఏపీ సీఎం అందించిన ప్రోత్సాహం తో ఆయన ఆశయాలకగుణంగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు. అదే సమయంలో చిత్తూరు పార్లమెంటు పురోభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానివ్వకుండా తన కర్తవ్య నిర్వహణను అంకితభావంతో నిర్వర్తిస్తున్నారు. ఎన్నికలసందర్భంగా చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలో గుర్తించిన సమస్యలకు పరిష్కార మార్గాన్ని చూపుతున్నారు. తాను ఢిల్లీలో విధి నిర్వహణలో ఉన్నా, అనునిత్యం చిత్తూరు పార్లమెంటు ప్రగతి కోసం శ్రమిస్తున్నారు. మంజూరైన 85 వర్కులకు గాను, ఇప్పటికే రూ.4కోట్ల 71 లక్షల ఎంపీ నిధులను చిత్తూరు పార్లమెంటులోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేటాయించారు. ఇందులో ముఖ్యంగా సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు, రహదారుల అనుసంధానం కోసం ఎంపీ నిధులను వెచ్చించారు. వీటిలో 36 పనులు పూర్తి కాగా 49 నిర్మాణ దశలో ఉన్నాయి.మామిడి రైతుల సంక్షేమం పై దృష్టి సారించిన చిత్తూరు ఎంపీ డి.ప్రసాదరావు. చిత్తూరు పార్లమెంటు మామిడి పంటకు ప్రసిద్ధి అయితే ఆంగట్లో అన్నీ ఉన్నా అల్లుడు నోట్లో శని అన్న చందంగా తయారైంది మామిడి రైతుల పరిస్థితి. ఈ విషయాన్ని గుర్తించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాదరావు, మామిడి రైతుల సంక్షేమంపై దృష్టి సారించారు. వారి సమస్యలను పరిష్కరించి, మామిడి పంటను లాభసాటిగా మార్చే దిశగా ముందుకు సాగుతున్నారు. ఇందుకోసం చిత్తూరు పార్లమెంట్లో మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేక కూడా రాశారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ఎన్డీఏ సర్కార్కు పంపారు. ఇందుకు మోదీ ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. చిత్తూరు పార్లమెంటులో మ్యాంగో బోర్డును నెలకొల్పేందుకు సిద్ధమైంది. ఇది మామిడి రైతులకు వరమనే చెప్పాలి. చిత్తూరు జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషిచేసిన ఎంపీ దగ్గుమళ్ల జిల్లా కేంద్రమైన చిత్తూరులో

మిగతా 5లో

## జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 648 అర్జీలు

**కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం డిసెంబర్ 6 నుండిప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి మంగళవారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుల్లో రెవెన్యూ, భూసమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులని ఈ వేదికను మండల, గ్రామస్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లావ్యాప్తంగా నేడు 43 గ్రామ సభలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో చంద్రగిరి శాసన సభ్యులు పులిపర్తి నాని రామచంద్రపురం మండలం, కుప్పం బాదురు రెవెన్యూ సదస్సులో మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొని చిన్న, సన్న కారు రైతులకు ఇలాంటి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ఒక గొప్ప సువర్ణవకాశమని ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూమి, రెవెన్యూ సమస్యలను పరిష్కరించు కోవాలన్నారు. ఈ రెవెన్యూ సదస్సులలో స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సంబంధిత అధికారులు పాల్గొని

మిగతా 2లో

## వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు స్నేహలత**




4 లో

## ప్రైవేటు వ్యక్తులతో ఇసుక డిపోల నిర్వహణ

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇసుక రీచులు లేనందున చిన్న తరహా వినియోగదారుల కోసం ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో ఇసుక డిపోలను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టరు సుమిత్ కుమార్ మంగళవారంఒక ప్రకటనలో తెలిపారు. చిత్తూరు, నగరి పలమనేరులలో ఇసుక నిల్వ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సొంత రవాణా వాహనములు సొంత భూమి, లీజు భూమి ఒప్పంద పత్రములు కనీసం ఒక ఎకరం స్థలం కలిగి నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేయాలనుకునే వారు 2025 సంవత్సరం జనవరి 4వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోగా చిత్తూరు పట్టణం, ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో పుత్తూరు రోడ్డులోని జిల్లా గనులు భూగర్భశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియకు సంబంధించి ప్రీ-బిడ్డింగ్ ప్రక్రియ జిల్లా గనులు భూగర్భశాఖ అధికారి, చిత్తూరు వారి కార్యాలయం నందు నిర్వహించబడును. ఇతర వివరాలకు జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి, చిత్తూరు కార్యాలయం 7013886327కు సమాచారం తెలపాలన్నారు.

## ప్రభుత్వ విప్ థామస్‌కు శుభాకాంక్షలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ వివాహ దినోత్సవ సందర్భంగా చెన్నైలోని చెన్నై స్పెషలిటీ సెంటర్ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ విఎం.థామస్ శాంతి రెడ్డికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కరుణామయుడు. లోక రక్షకుడు ఏసుప్రభువు జన్మించిన పర్వదినం క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులందరికీ బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ శాంతి. దయ, ప్రేమ, ధర్మం, న్యాయం, అహింస. పరోపకారం వంటి ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని. క్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ ఉన్నతమైన జీవితాన్ని కొనసాగించాలని బొజ్జల పిలుపు నిచ్చారు. క్రిస్టియన్ల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతీస్తుందని. రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. నారా లోకేష్ పై రాష్ట్ర ప్రభుత్వంపై ఆ ఏసు ప్రభు కరుణా కటాక్షాలు మెండుగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు.



## వినియోగదారుల అవగాహన సదస్సు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ వినియోగదారు లేనని, తమకు ప్రభుత్వాలు కల్పించే చట్టాలను గురించి తెలుసుకోవడం, తమ హక్కులను కాపాడుకోవడం అత్యవసరమన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 24వ తేదీని వినియోగదారుల దినోత్సవంగా జరుపుకుంటున్నారని చెప్పారు. పుత్తూరులోని ప్రభుత్వ డిగ్రీకళాశాల వాణిజ్య శాస్త్ర విభాగం, కన్స్యూమర్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో వినియోగదారుల దినోత్సవ సభలిను ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ భారత ప్రభుత్వం వినియోగదారుల హక్కుల అవసరాన్ని గుర్తించి చట్టాలను రూపొందించిందని, వినియోగదారులు చెల్లించేటటువంటి డబ్బుకు తగిన వస్తువులను కొనుగోలు చేసే హక్కు ఉందని తెలిపారు. విద్యార్థులు వినియోగదారుల హక్కుల పట్ల చైతన్యం కలిగి ఉండడం ద్వారా డబ్బును ఆదా చేయవచ్చని సూచించారు. ఈ సభలో కామర్స్ శాఖ విభాగాధిపతి డాక్టర్ ఏ.దేవకి, డాక్టర్ వి.వాసవి, డాక్టర్ జి తిరుమలయ్య,డాక్టర్ జి.గంగయ్య, లక్ష్మీబాయి, జ్యోతి, నాగరాజా, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## బీవీ పాలెం పులికాట్ లేక్‌ను సందర్శించిన ఆర్డిఓ

**తడ, మేజర్‌న్యూస్:** జనవరి 2025 సంవత్సరంలో 10, 11, 12 తేదీలలో నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను సూళ్లూరుపేట ఆర్డీవో ఈ కిరణ్మయి, జిల్లా టూరిజం అధికారి, నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు బివి పాలెం పులికాట్ లేక్‌ను అటకానితిప్ప పక్షుల కేంద్రం ను నేలపట్టు పక్షుల కేంద్రంలో సూళ్లూరుపేట హైస్కూల్‌ను మంగళవారం సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పక్షుల పండుగ సందర్భంగా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించి పక్షుల పండుగకు తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట సిఐ ఈ మురళీకృష్ణ తడ ఎస్సై కొండప నాయుడు, సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మనాయుడు, దొరవారిసత్రం ఎస్సై సూళ్లూరుపేట నియోజకవర్గం లోని మండల తాసిల్దారులు, ఎంపీడీవోలు, అటవీశాఖ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, మత్స్యకార శాఖ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ప్రేమ, సద్భావన, శాంతి, క్షమా అనేవి ఏసుక్రీస్తు మానవాళికి అందించిన సుగుణాలని, ఈ సుగుణాలను ఆచరించి శాంతి దానధర్మాలను ఆలంబనగా నిలవాలని క్రిస్మస్ మానవాళి జీవితాలలో ప్రేమ, శాంతి నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాదరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్, ప్రభుత్వ విప్ జీడీ నెల్లూరు శాసనసభ్యులు వి.ఎం. థామస్,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు తెలిపారు.

## జిల్లాలో రెవెన్యూ సదస్సులకు 648 అర్జీలు

(మొదటిపేజీ తరువాయి)

విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 11576 అర్జీలు అందాయని అందులో నేడు 648 అర్జీలు వచ్చాయని అందులో ఎంక్రోచ్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై-5, అసైన్మెంట్ ఆఫ్ హౌస్ సైట్స్‌పై-136, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్‌పై-58, మీ సేవ ద్వారా రెవెన్యూపై-1, రీ సర్వేపై -44, ల్యాండ్ గ్రాబింగ్‌పై-7, ఫాం22ఎపై-18, ఆర్ఓఆర్‌పై -229, ఇతర విషయాలకుసంబంధించి 134 వచ్చాయని తెలిపారు. ఈరోజు వచ్చిన అర్జీలలో 68 అర్జీల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించామని మిగిలిన అర్జీల సమస్యలను కాల పరిమితి లోపల సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని కలెక్టర్ తెలిపారు.

## తితిదే చైర్మన్ బిఆర్ నాయుడుని కలిసిన స్థానిక టీడీపీ నాయకులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తితిదే చైర్మన్ బిఆర్ నాయుడుని మంగళవారం తెదేపా నాయకులు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, మాజీ తుడాచైర్మన్ నరసింహ యాదవ్, ఆర్సీ మునికృష్ణతో బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి సమక్షంలో కలిశారు. తిరుమల తిరుపతి టిటిడి పరిధిలో పలు సమస్యలను తితిదే చైర్మన్ బిఆర్‌నాయుడు దృష్టికి తీసుకెళ్లగా బిఆర్ నాయుడు సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేస్తానని హామి ఇచ్చారు. అంతే కాకుండా తిరుమలలో అనధికార హాకర్స్ తట్టలను గత వైసిపి హయాంలో అక్రమంగా పెట్టారు. వాటిని తొలగిస్తామన్నారు. స్థానికుల సమస్యలు పరిష్కారం చేస్తామని తెలియజేశారు. నిర్వాసితులకు న్యాయం చేస్తామని, అంతేకాకుండా వివిధ విభాగాల వర్గాలు వారి చిరకాలంగా కొనసాగుతున్న వాటిని పరిష్కారం చేయడానికి దృఢ నిశ్చయంగా ఉన్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో రాబోవు ఆదివారం ఒక్క రోజు వారి ఆర్జీల విన్నపం బృందాలు వారిగా స్వీకరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హాజరైన వారు రామమూర్తి రాయలు శ్రీధర్ వర్మ, రాజూ యాదవ్, శివషన్ముగంలు పాల్గొన్నారు.



## అటవీ ప్రాంతంలో ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ ఆకస్మిక దాడులు

**ముగ్గురు ఎర్రచందనం స్మగ్లింగ్ చేసే పాత నేరస్తులతో పాటు ఐదు మంది కూలీలు అరెస్ట్**

**సుమారు రూ.20 లక్షలు విలువ గల 69 ఎర్రచందనం దుంగలు, బరువు 479 కేజీలు, ఒక మోటర్ సైకిల్ స్వాధీనం**

**జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు**

**పుత్తూరు (నాగలాపురం), మేజర్‌న్యూస్:** రెడ్ శాండర్ టాస్క్ ఫోర్సు ఎస్పీ పి.శ్రీనివాస్ వారి పర్యవేక్షణలో టాస్క్ ఫోర్సు సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు సోమవారం రాత్రి తిరుపతి జిల్లా, నాగలాపురం మండలం, రేప్పాల తిప్ప సమీపమున అటవీ ప్రాంతంలో ఆకస్మిక దాడులు జరిపి అక్రమ రవాణా చేయడానికి ఎర్రచందన దుంగలు సిద్ధం చేస్తున్న పురుంకి చెందిన సురేంద్ర, నాగలాపురంకి చెందిన మునివేలు, తమిళనాడు సేలం జిల్లాకు చెందిన మేస్త్రి సెల్వరాజ్ దొరైస్వామి, ఐదు మంది తమిళ కూలిలను అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మంగళవారం తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రధానస్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పట్టుబడిన ఎర్రచందనం విలువ సుమారు ఇరవై లక్షల రూపాయలు ఉంటుందన్నారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి టాస్క్ ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్, డీఎస్పీ ఎండీ షరీఫ్, ఆర్ఐ చిరంజీవి, ఇన్స్పెక్టర్ ఎం. సురేష్ కుమార్, నరేష్, ఇతర సిబ్బందిని అభినందించారు.



## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని వెంకటరెడ్డి పల్లిపాలెం గ్రామంలోని అంగన్వాడి టీచర్ చెన్నమ్మ ఆధ్వర్యంలో మంగళవారం ప్రీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్టమస్ ఆవశ్యకతను గురించి చిన్నారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సుధామ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు :ఎమ్మెల్యే పులివర్తి నాని



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రైతుల భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించడానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. మంగళవారం కుప్పం బాదూరులో జరిగిన రెవెన్యూ సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మండల ప్రజలు నాయకులు, అధికారులు సాధన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన రోజే ల్యాండ్ టైటిలింగ్ యక్ట్ రద్దు చేశారని గుర్తు చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాయల చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో స్పోర్ట్స్ అథారిటీ రాయలచెరువులో పిల్లలకు జల క్రీడలతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం స్వయంగా రైతుల వద్ద నుంచి వినాతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇందిరా,ఎమ్మార్వో వెంకటరమణ, రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి, కోర హరి ప్రసాద్ నాయుడు, మాజీ ఎంపీపీ కేసులు నాయుడు, సురేంద్ర నాయుడు, మధుసూదన్ రెడ్డి, కోటేశ్వర్ రెడ్డి, జేడీ జగన్,ముని రామిరెడ్డి, బాల వీరయ్య నాయుడు, జనార్దన్ నాయుడు, వెంకటేష్ రెడ్డి, సోము రాయల్, విజయ్ కుమార్ రెడ్డి, దేవరాజులు రాయల్, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు పరిష్కారం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులందు భూ సమస్యలకు పరిష్కార లభిస్తుందని తాసిల్దార్ నాగరాజు అన్నారు. కార్వేటి నగర్ మండలం ఆర్కేవిబీ పేట పంచాయతీలో రెవెన్యూ సదస్సు నిర్వహిం చారు. ఈ రెవెన్యూ సదస్సులో 14 వినతి పత్రాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులే ఎదుర్కొంటున్న భూ సమస్యలు సాధనకు రెవెన్యూ సదస్సులు వేదికగా ఉన్నాయన్నారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు. సమస్యలను బట్టి కాలం పరిమితి ఉంటుందని పేర్కొన్నారు. రెవిన్యూ సదస్సులతోపాటు వ్యక్తిగత సామాజిక సమస్యల సైతం పరిష్కరిస్తామన్నారు. వన్ బి సర్వే నెంబర్లు గల్లంతు సరిహద్దులు ఆర్ఓఆర్ వంటి సమస్యలతో పాటు వినతి పత్రాలు అందించారు. రెవెన్యూ సిబ్బంది, అనుబంధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన కోట తహసిల్దార్

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం కర్లపూడి గ్రామంలో రెవెన్యూ సదస్సులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోట తహ సిల్దార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగు తుండగా కర్లపూడి గ్రామస్తుడు తన ఇద్దరి పిల్లలని కోట తహసిల్దార్ దగ్గరకు తీసుకువెళ్లి తన పిల్లలకి గుర్తు తెలియని వ్యాధి సోకిందని చికిత్స కోసం డబ్బులు కూడా లేవని కోట తహసిల్దార్‌కు చెప్పగా ఆయన తక్షణమే తన ఫోన్ పే ద్వారా రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోట తాసిల్దార్, డిప్యూటీ తాసిల్దార్ పఠాన్ అజ్మతుల్లా ఖాన్, ఆర్ఐ మధులత, మండల సర్వేయర్ గోపి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మూలపడవలో రెవెన్యూ సదస్సు

**వాకాడు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వాకాడు తహసీల్దార్ రామయ్య కోరారు. మూలపడవ సర్పంచ్ మొద్దు కిషోర్ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సర్పంచ్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ తమ గ్రామ పంచాయతీ పరిధిలోని పలు గ్రామాలలో నెలకొన్న భూ సమస్యలను అధికారులు పరిష్కరించాలన్నారు, ముఖ్యంగా వన్‌బి అడంగల్‌లో పేర్లు మార్పులు, అదేవిధంగా రిసర్వే చేయించాలని అధికారులను కిషోర్ కుమార్ కోరారు. తహసీల్దార్ రామయ్య మాట్లాడుతూ రెడ్డిపాలెం బిట్ 2లో ఉన్నటువంటి గ్రామాలలో ఎలాంటి భూ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలన్నారు, అదేవిధంగా సర్పంచ్ కిషోర్ కుమార్ చెప్పిన విధంగా అవసరమైతే రీ సర్వే చేస్తామని తెలిపారు, అదేవిధంగా ఈ సదస్సులో 42 వివిధ భూ సమస్యల మీద అర్జీలు వచ్చాయని త్వరిత గతిన పరిష్కరించబడతాయని తెలిపారు. ఈ సదస్సులో రెవెన్యూ ఇన్స్పెక్టర్ అఖిల్ యాదవ్, వివిధ శాఖల సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** బాల్యవివాహాలను జరిపించడం చట్టరీత్యా నేరమని వెదురుకుప్పం మండల విస్తరణ అధికారి పురుషోత్తం అన్నారు. మంగళవారం వెదురు కుప్పం మండల పరిషత్ కార్యాలయంలో కార్వేటినగరం ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల ఆధ్వర్యంలో కిషోరి వికాసం శిక్షణ కార్యక్రమం జరిగింది. సమావేశంలో ఈఓపిఆర్డి మాట్లాడుతూ బాల్య వివాహాలను ప్రోత్సహించడం, జరిపించడం చట్టరీత్యా నేరమని, అటువంటి విధానాలను విడనాడి మండలంలో నూటికి నూరు శాతం బాల్య వివాహాలను అరికట్టాలని కోరారు. 11-18 సంవత్సరాల వయసుగల కిషోరి బాలికల ఆరోగ్యం, పోషణ, విద్య, లింగ వివక్షత, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రపంచమంతా జరుపుకునే పండుగ క్రిస్మస్ : ఎమ్మెల్యే

**నగరి, మేజర్‌న్యూస్:** నగరి నియోజకవర్గం నింద్ర మండలం ఏసు ప్రభువు జన్మించిన రోజున క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని, లోక రక్ష కుడైన ప్రభువు కరుణ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు నగరి ఎమ్మెల్యే భాను, నింద్ర మండలం పాదిరి దళిత వాడలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకలకు నగరి ఎమ్మెల్యే గాలిభాను ప్రకాష్ మంగళవారం హాజరయ్యారు. పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వేడుకలకు వచ్చిన వారిని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు.



## పాతనాలపాడులో రెవెన్యూ సదస్సు



**దక్కలి, మేజర్‌న్యూస్:** జోరు వరంలోనూ దక్కిలి మండలం పాతనాలపాడు గ్రామంలో మంగళవారం అధికారులు రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలపై గ్రామస్తులు అర్జీలు సమర్పించారు. వైసీపీ పాలనలో తమ గ్రామ అభివృద్ధి గురించి ఎవ్వరూ పట్టించుకోలేదని గ్రామస్తులు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి కావలసి మౌళిక వసతులపై సదస్సులలో వినతలు అందచేశారు. తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఏళ్ల తరబడి పరిష్కారంకు నోచుకోని భూ సమస్యలును రెవిన్యూ సదస్సులు ద్వారా పరిష్కారం లబిస్తుందన్నారు.

ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యల్లో ముఖ్యంగా భూమి యొక్క హద్దులు, ముటిషేన్ సమస్యలపై ఎక్కుగా ఫిర్యాదులు అందుతున్న తెలిపారు. వీటన్నిటిని ఆన్లైన్ చేసి సత్వర పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ రాజగోపాల్, ఆరి ప్రియాంక, ఎఎస్వో వెంకటయ్య ఉన్నారు.

## చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ద్వితీయ కుమారుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం తుమ్మలగుంటలోని ఆయన ఇంటి వద్ద ఘనంగా జరిగాయి. చంద్రగిరి నియోజకవర్గంకు చెందిన పలువురు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షిత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచే పార్టీ నాయకులు, కార్యకర్తలు తుమ్మలగుంటకు చేరుకుని హర్షిత్ రెడ్డిని పుష్పగుచ్చాలు, శాలువలతో సత్కరించారు. కొంత మంది స్వీట్లు పంచిపెట్టగా మరికొంత మంది కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. జన్మదినం సందర్భంగా తనను కలవడానికి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరితో సరదాగా మాట్లాడిన హర్షిత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపగా అక్కడకు వచ్చిన పార్టీ నేతలు అందరూ హర్షిత్‌ను ఆశీర్వదించారు. చెవిరెడ్డి ఇంట ఘనంగా జరిగిన హర్షిత్ రెడ్డి జన్మదిన వేడుకలకు ఆయన బందువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, పంచాయతీ సర్పంచ్ లు అధిక సంఖ్యలో హాజరయ్యారు.



## భారతీయ సంస్కృతికి నిలువటద్దం కళా రంగమే

### డాలర్స్ గ్రూప్ అధినేత దివాకర్ రెడ్డి



**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు కళా రంగం నిలువుటద్దమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, డాలర్స్ గ్రూప్ అధినేత డాక్టర్ సి.దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక శ్రీకృష్ణ నటరాజ ఆలయం కల్చరల్ డెవలప్మెంట్ అకాడమీ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రం వేదికగా జరిగిన రెండవ భారత కల్చరల్ డాన్స్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ దేశభక్తికి, దైవభక్తికి, సనాతన ధర్మ పరిరక్షణకు కళారంగం కృషి అనిర్వచనీయమన్నారు. శ్రీకృష్ణ నటరాజ ఆలయం ఆధ్వర్యంలో ఇంత పెద్ద ఎత్తున సాంస్కృతిక నృత్య ప్రదర్శన నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆధ్యాత్మిక నగరం కళా రంగానికి పెట్టింది పేరని, ఎంతోమంది కళాకారులు సనాతన ధర్మ పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. నాట్య కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి, కథక్ నృత్యం కనువిందు చేసిందన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం కళారంగాన్ని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. అనంతరం నృత్య ప్రదర్శన గావించిన కళాకారులకు ఆయన చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు.

## రత్నం పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామ్ నగర్ కాలనీ రత్నం పాఠశాలలో ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరూ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. విద్యార్థులు క్రిస్మస్ ట్రీలను అందంగా అలంకరించారు.

మరికొందరు విద్యార్థులు శాంతా క్లాస్ వేషంలో అందర్నీ అలరించారు. రత్నం పాఠశాల డైరెక్టర్ శ్రీ కృష్ణ కిషోర్. వాసంతి కిషోర్. శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలలో ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, మేనేజర్ దైవజ్ఞచారి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.




## ఆర్టీసి కార్మికుల ఆందోళన విరమణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు ఆర్టీసి డిపో మేనేజర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సిబ్బందిపై అక్రమ సస్పెన్షన్లకు వ్యతిరేకంగా ఎస్‌డబ్ల్యుఎఫ్ చేస్తున్న ఆందోళన విరమించారు. 21 రోజులుగా చేస్తున్న ఆందోళనను ఉన్నతాధికారుల చర్యల మధ్య విరమించారు. ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలాని బాషా, జిల్లా రీజనల్ కార్యదర్శి ఎ శివకుమార్ మాట్లాడుతూ అక్రమ సస్పెన్షన్లకు గురైన కార్మికులపై విచారణ చేపట్టి విధులలోనికి తీసుకునేందుకు సానుకూలంగా స్పందించిన డిప్యూటి సిటియం మరియు డిప్యూటి పిటిఓ హామీలతో రిలే నిరాహార దీక్షలు తాత్కాలికంగా విరమించారు. ప్రధానంగా 1/2019 సర్కులర్‌ను రాష్ట్రవ్యాప్తంగా పక్కన పెట్టారని, దానిని ఆమలు లోకి తీసుకు రావడానికే ఈ పోరాటాలు కొనసాగిస్తున్నామని, ఈ సర్కులర్‌ను అందరికీ సమానంగా వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. యాజమాన్యాలు కార్మికులను ఇబ్బందులు పెట్టిన, దగ్గర పోరాటాలు జరుగుతూనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో డిపో కార్యదర్శి డి.శ్రీధర్ మాట్లాడుతూ సిఐటియు పట్టణకమిటికి ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులకు సంఘీభావంగా ఆయా డిపోలలో తమకు మద్దతుగా ధర్నా నిర్వహించిన ఆయా డిపో కమిటీలకు ఇతర సంఘాల వారికి ధన్యవాదాలు తెలియజేశారు.



# వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## - వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు : స్నేహలత

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** వినియోగదారుల హక్కులను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఓ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు స్నేహలత తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక ఎస్వీ ఆర్ట్స్ కాలేజ్ లోని సమావేశ మందిరం నందు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం, జిల్లా వినియోగదారుల వ్యవహారాలు, ఆహార పౌరసరఫరాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు, డిజిటల్ సౌలభ్యం అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఓ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని నాణ్యత లోపం వల్ల గాని ,సేవ లోపం వల్ల గాని , జరిగిన నష్టానికి ఆయా సంస్థలపై నష్టపరిహారం కోరేటప్పుడు ఐదు లక్షల రూపాయలు వరకు ఎలాంటి ఫీజు లేకుండా నేరుగా వినియోగదారులే. జిల్లా కమిషన్లో ఫిర్యాదు చేసి నష్టపరిహారం పొందవచ్చు గతంలో కంటే ఇప్పుడు చాలా త్వరగా న్యాయం జరిగే అవకాశం ఉందని , ప్రతి ఒక్కరూ జిల్లా కమిషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని, బాధ్యతగా కొన్న ప్రతి వస్తువు బిల్లు అడిగి తీసుకోవాలని, చట్టాల్ని సద్వినియోగం చేసుకోని, నష్టపోకుండా ఉండాలని కోరారు. ఎక్కడైనా నష్టం జరిగినప్పుడు ఆ సంబంధిత అధికారులకు వెంటనే ఫిర్యాదు చేయాలని కోరారు. వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. వినియోగదారులు మోసపోతే ఎవరిని కలవాలి, ఎలా న్యాయం పొందాలి అనే విషయంపై తెలిసి ఉండాలన్నారు. వినియోగదారుల సమస్యలకు సంబంధించి వ్యయ ప్రయాసలు పడాల్సిన అవసరం లేదని జిల్లాలో ఫుడ్ కమిషన్ కోర్టులో ఉన్నాయని తెలిపారు. వినియోగదారులు ఎంతో కష్టపడి కొన్న వస్తువు నాణ్యత లోపిస్తే.. వారు ఎంత మనస్తాపానికి గురవుతారో గ్రహించి ఆ ధోరణిలో మోసాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వినియోగదారులు తమ హక్కుల పట్ల ఎప్పటికప్పుడూ అవగాహన పెంచుకోవాలని సూచించారు. జిల్లా వినియోగదారుల కౌన్సిల్ ప్రెసిడెంట్ రాజారెడ్డి మాట్లాడుతూ నూతనంగా రూపొందిన "వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం- 2019," అనేక మార్పులతో రూపొందించబడినది ఈ చట్టంలో ఆన్లైన్ వ్యాపారాలు డిజిటల్ లావాదేవీలు, అసత్యపు ప్రకటనలు, కల్తీ పదార్థాలు విక్రయించిన వారి పైన, కఠిన చర్యలు తీసుకుంటూ వినియోగదారులకు తక్షణం న్యాయం జరిగేందుకు జాతీయ హెల్ప్ లైన్ నెంబర్1930, ఆన్లైన్ నష్టం జరిగినప్పుడు, నెంబర్ 1915, వాట్సప్ నెంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కావున సంబంధిత అధికారులు బాధ్యతగా తీసుకొని వినియోగదారుల హక్కులు, చట్టాలు అందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. వినియోగదారుల ఫోరం సేవలను, వినియోగదారుల చట్టాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఫుడ్ సేఫ్టీ అధికారి మద్దిలేటి మాట్లాడుతూ... దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ వ్యాపారి వద్ద ఏదో ఒక వస్తువు కొనాల్సిన అవసరం ఉంటుంది. మనం కొనే వస్తువు యొక్క స్థితిని గమనించడం మన బాధ్యత అన్నారు. వస్తువు తయారీ తేదీ, గడువు ముగింపు తేదీ, వస్తువు నాణ్యత ప్రమాణాలు, రుచి, వాసన తదితర వస్తువు యొక్క స్థితిని గమనించాలని తెలిపారు. ఏమైనా తేడాలు గమనించినట్లయితే వెంటనే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చాన్నారు. వీటన్నింటికంటే ముందుగా కొన్న ప్రతి వస్తువును బిల్లును స్వీకరించాలన్నారు. ముఖ్యంగా ఫుడ్ కలర్స్ లేని ఆహారాన్ని మాత్రమే.. ప్రజలు వియోగించాలని, ఫ్లేవర్ ఎన్ హేన్స్ (వాసనతో ఆకర్షించే)లను వినియోగించే పదార్థాలను వాడకపోవడం మంచిదన్నారు. ఈ కార్యక్రమం అనంతరం వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం' అనే అంశంపై పలు విద్యా సంస్థల్లో నిర్వహించిన, వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు నగదు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తూనికలు, కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ నాన్ గోత్ స్వామి, ఎస్ వి ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ వేణుగోపాలరెడ్డి, కామర్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి మల్లికార్జునరావు, డిప్యూటీ తహశీల్దార్లు జయరాజ్, సురేంద్ర, ఎపి వినియోగదారుల ఫోరం జిల్లా సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు, పౌర సరఫరాల డీలర్లు, విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.






# ఎండోమెంట్ భూములను ఆక్రమించిన వారిపై విచారణ జరిపిస్తాం

### – హథీరాంజీ మఠం భూములపై సీఎంకు నివేదిక అందజేస్తాం
### – టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహా యాదవ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్ల వైసిపి పాలనలో దేవాదాయ శాఖకు సంబంధించిన భూములు,శ్రీ స్వామి హథీరాంజీ మఠంకు చెందిన కోట్ల రూపాయలు విలువైన భూములను దోచుకున్నారని, దోచుకున్న భూముల వివరాలను సేకరించి చర్యలు తీసుకొని, ముఖ్యమంత్రికి నివేదికను పంపిస్తామని టిడిపి సీనియర్ నేత, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహా యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.హథీరాంజీ మఠంకు చెందిన భూములను ఆక్రమించి ఆ భూములపై కోర్టులలో స్టే ఆర్డర్లు తీసుకువచ్చి ఇస్తానుసారంగా భవంతులు కట్టారని, దీనిపై అధికారులు కోర్టులో కౌంటర్ ఫైల్ దాఖలు చేసి కేసు పురోగతిని పర్యవేక్షించి, ఆ భూములను స్వాధీనం చేసుకుంటున్నారా లేదా అనే అనుమానాలు ఉన్నాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న ఏ అధికారులు మార్పు రాలేదని,దీనిపై కూడా సమీక్షించి విచారణ చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హథీరాంజీ మఠంకు చెందిన భూములు తిరుపతి నియోజకవర్గంలో పాటుగా చంద్రగిరి నియోజక వర్గంలో వేల ఎకరాలు ఉన్నాయన్నారు.గత ఐదేళ్ల పాలనలో వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు సైతం అడ్డగోలుగా దోచుకోవడం చేశారన్నారు. తిరుపతి రూరల్ పరిధిలో ఎక్కువ సంఖ్యలో హథీరాంజీ మఠం భూములు అన్యాక్రాంతం అయ్యాయని,మఠం ద్వారా భూములను లీజుకు పొంది,సాగు చేసుకుంటున్న వారిపై కూడా దొంగ డాక్యుమెంట్లను సృష్టించి బెదిరించి ఆ భూములను లాక్కోన్నారని పార్లమెంటు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుండి అర్జీలు వచ్చాయన్నారు.ఈ అర్జీలను అనుసరించి విచారణకు ప్రభుత్వం ఆదేశించేలాగా సమీక్ష సమావేశాలను చేపట్టామన్నారు.ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న మఠం భూమి కోట్ల రూపాయల విలువ చేసేదని, దానిపై కోర్టులో స్టేలు తీసుకువచ్చి విలాసవంతమైన భవనాలు కడుతున్నా.. మఠం అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. అన్యాక్రాంతమైన దేవాదాయ శాఖకు చెందిన భూములను,హథీరాంజీ మఠం భూములను పరిరక్షించడానికి కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు.త్వరలోనే బీసీలకు నామినేటెడ్ పదవులు ప్రభుత్వం ప్రకటిస్తుందని,ప్రభుత్వ స్థలాల్లో పేదలు, మధ్య తరగతి ప్రజలు నిర్మించుకున్న ఇళ్లను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అలానే 22ఏ జాబితాలో ఉన్న భూములను కూడా పరిశీలించి,వాటిని కూడా పరిష్కరించడానికి ప్రభుత్వం సమాయత్తం అవుతోందన్నారు. 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్సి.మునికృష్ణ మాట్లాడుతూ తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో నిర్మించిన మాస్టర్ ప్లాన్ రోడ్ల పరిసరాల్లో భారీగా భూకబ్జాలు జరిగాయని,వాటన్నింటిపై కూడా పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ సమావేశంలో ఏపీ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫాస్ట్ ఎక్స్లూస్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్,కరాటే చంద్ర,టిడిపి తిరుపతి పార్లమెంటు కార్యాలయ కార్యదర్శి మనోహర్ ఆచారి,సుబ్బు యాదవ్,రాజయ్య,రవి శంకర్ యాదవ్,గంధం బాబు పాల్గొన్నారు.



# డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తత అవసరం

## - చిత్తూరు అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశి

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** వినియోగదారులు మోసపూరిత ప్రచారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వివిధ మాధ్యమాల ద్వారా వచ్చే వ్యాపార ప్రకటనలను విశ్లేషించుకోవాలని నిర్ణయం తీసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ పేర్కొన్నారు. మంగళవారం చిత్తూరు పివికెఎన్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా అసిస్టెంట్ కలెక్టర్ పాల్గొని విద్యార్థు లకు విని యోగదారుల రక్షణ చట్టం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూలి వినియోగదారుల సంక్షేమం కోసం 24 డిసెంబర్ 1986 సం.లో మొట్టమొదటి సారిగా వినియోగదారుల రక్షణ చట్టం కార్యరూపందాల్చిందని, ఈ చట్టం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. వినియోగదారులు ఈ – కామర్స్, డిజిటల్ వర్తకం పై ఎక్కువ మక్కువ చూపుతున్నారని, డిజిటల్ లావాదేవీల సమయంలో జాగ్రత్త అవసరమన్నారు. ఆన్ లైన్ కొనుగోలు సమయం లో గుర్తింపు పొందిన వెబ్ సైటు ల ద్వారా కొనుగోలు చేసుకోవడం మంచిదని, నగదు చెల్లింపు పేజీలు సురక్షితంగా ఉన్నాయా అన్ని విషయాన్ని సరిచూసుకోవాలన్నారు. ఉచిత బహుమతులు, డిస్కౌంట్ సేల్స్ వలలో పడొద్దన్నారు. ఖరీదైన వస్తువులను ఆన్ లైన్లో కొనే సమయంలో క్యాష్ ఆన్ డెలివేరి ఆప్షన్ ఎంచుకోవడం మంచిదన్నారు. అనవసరమైన లింకు లు, అటాచ్మెంట్లు, యాప్ లకు దూరంగా ఉండాలని, స్కామర్ల నుండి రక్షణ పొందేందుకు ప్రొటెక్టింగ్ సాఫ్ట్ వేర్లను ఇన్స్టాల్ చేసుకోవాలన్నారు. బ్యాంక్ ఖాతా వివరాలు, పిన్ నెంబర్, సివివి నెంబర్, పాస్ వర్డ్ లాంటి వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దన్నారు. వినియోగదారులు తాము కొన్న వస్తువులు లేదా పొందిన సేవల విషయంలో మోసపోయిన సందర్భాలలో జిల్లా వినియోగదారుల ఫోరం మరియు రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ ను ఆశ్రయించి కేసు ఫైల్ చేసి న్యాయం పొందవచ్చన్నారు. జాతీయ వినియోగదారుల సహాయ కేంద్రం 14404 లేదా 1915 నెంబర్ లకు ఉ.9.30 నుండి సా.5.30 వరకు పని దినాలలో సంప్రదించవచ్చన్నారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ రాష్ట్ర వినియోగదారుల సహాయక కేంద్రం ద్వారా వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, దీని కోసం 1800 425 0082/1967 నెంబర్ కు ఫోన్ చేసి సలహాలు, సూచనలు పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా మేలుకొలుపు వినియోగదారుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా డిసెంబర్ 2024 సంచికను అసిస్టెంట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి డిఎస్ఓ శంకరన్, వినియోగదారుల కమిషన్, చిత్తూరు మెంబర్ సలీం, పివికెఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జీవన జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.








# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా వి.బాలకృష్ణ నాయక్ బాధ్యతలు స్వీకరణ

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా వి.బాలకృష్ణ నాయక్ బాధ్యతలు స్వీకరించారు, అనంతరం జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ ని జిల్లా కలెక్టరేట్ నందు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.



# ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు సన్మానం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను మంగళవారం స్థానిక మండల టీడీపీ అధ్య క్షులు గాలి మురళి నాయుడు సన్మానిం చారు. కేవీబీపురం మండలం కర్లపూడిలో ఎమ్మెల్యే ఆదిమూ లంను గాలి మురళినాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ కార్యక్రమం లో కర్లపూడి ఆయకట్టు అధ్యక్షులు చీళ్ళ వెంకటముని రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**మొదటి పేజీ తరువాయి....**

కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలనే దృఢ సంకల్పంతో ప్రయత్నాలు చేస్తున్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చిత్తూరు పార్లమెంట్ ప్రజల చేసిన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని, ఉన్నత విద్యతోనే యువత ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయగలమని తలచి, చిత్తూరు జిల్లాలో కేంద్రీయ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వంతో కూడా సంప్రదింపులు జరిపారు. విశ్వవిద్యాలయాన్ని సాధించేందుకు తన వంతు కృషి చేస్తున్నారు. పాకాలలో రైల్వే కోచ్ డిపో ఏర్పాటుతో మారనున్న చిత్తూరు పార్లమెంటు రూపురేఖలు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా చిత్తూరు పార్లమెంటులో నిరుద్యోగ సమస్యను గుర్తించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఇందుకు పరిష్కార మార్గాన్ని చూపే దిశగా ముందుకు సాగారు. అదే సమయంలో చిత్తూరు పార్లమెంటు ప్రజల చిరకాల స్వప్నమైన పాకాల రైల్వే కోచ్ డిపోను నెలకొల్పడం ద్వారా దీనికి చెక్ పెట్టవచ్చని భావించారు. అదేవిధంగా చిత్తూరు పార్లమెంటు రూపు రేఖలను మార్చవచ్చునని తలచారు. అనుకున్నదే తడవుగా.., ఎమ్మెల్యేలు, జిల్లా అధికారుల సహకారంతో పాకాలలో రైల్వే కోచ్ డిపోను నిర్మించేందుకు కావలసిన ప్రతిపాదనలను సిద్ధం చేయించి, కేంద్ర ప్రభుత్వానికి పంపారు. తక్షణం స్పందించిన కేంద్ర రైల్వే శాఖ.., పాకాలలో రైల్వే కోచ్ డిపోను నిర్మించేందుకు పచ్చజెండా ఊపింది. 2025 మార్చిలో పాకాల రైల్వే స్టేషన్లో రైల్వే కోచ్ డిపో నిర్మాణపు పనులను చేపట్టాలని ఆదేశిస్తూ సంబంధిత శాఖకు ఉత్తరం కూడా రాసింది. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చొరవతో.. నిర్మాణం పనులు త్వరలోనే కార్యరూపం దాల్చనున్నాయి. దీంతో జిల్లా వాసుల కల సాకారం కానుంది. నిరుద్యోగ

# చిత్తూరు పార్లమెంటు పురోభివృద్ధే ఎంపీ దగ్గుమళ్లు లక్ష్యం

సమస్య కూడా పరిష్కారం లభించనుంది. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం రూపు రేఖలు మారనున్నాయి. ఈ విషయాన్ని ఇలా ఉంచితే... జిల్లా కేంద్రమైన చిత్తూరు రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. గతంలో మందకుండిగా జరిగిన చిత్తూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు, ఎంపీ దగ్గుమళ్ళ ఆదేశాలతో ఊపందుకున్నాయి. అంతేకాకుండా.. ఈ పనులన్నీ పూర్తి ఐన వెంటనే.., చిత్తూరు రైల్వే స్టేషన్ మీదుగా వెళ్లే పలు ఎక్స్ప్రెస్ రైళ్లన్నీ జిల్లా కేంద్రమైన చిత్తూరు రైల్వే స్టేషన్ లో ఆపాలని కోరుతూ.., కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. దీనికి కూడా మోదీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ పరిణామాలతో చిత్తూరు పార్లమెంటు అభివృద్ధికి చిరునామాగా మారడంతో పాటు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభించనున్నాయి.

**ఎంఎస్ఎంఈల పై ప్రత్యేక దృష్టి సారించిన చిత్తూరు ఎంపీ డి ప్రసాద రావు**

చిత్తూరు పార్లమెంటులో చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తును ప్రసాదించవచ్చునని భావించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఎం.ఎస్.ఎం.ఈల పై ప్రత్యేక దృష్టి సారించారు. దీని పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు, ఢిల్లీ నుంచి ప్రత్యేక బృందాన్ని జిల్లా కేంద్రమైన చిత్తూరుకు రప్పించారు. చిత్తూరు కలెక్టరేట్లో ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు నేతృత్వంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న ఢిల్లీ బృందం.. ఎం.ఎస్.ఎం.ఈల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం అందించే నిధుల ద్వారా చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకొని..యువత స్వయంకృషితో ఎదగాలని సూచించింది. ఈ క్రమంలోనే ఎంస్ఎంఈల పై విస్తృతంగా ప్రచారం చేయించిలనీ జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేసారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు. ఎంపి ఆదేశానుసారం చిత్తూరు జిల్లా కలెక్టర్ ఇప్పటికే చిత్తూరు పార్లమెంటు వ్యాప్తంగా కో-ఆర్డినేటర్లను కూడా నియమించి,ఎం.ఎస్.ఎం.ఈల పై అవగాహన కల్పిస్తున్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని, తమ జీవితాలలో వెలుగులు నింపుకోవాలని, ప్రజలను చైతన్య పరుస్తున్నారు. ఎం.ఎస్.ఎం.ఈలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., కలెక్టర్ల ద్వారా ఎప్పటికప్పుడు వాటి పురోగతికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. ఇలా ప్రజా సేవకు అంకితమైన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.., సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి, సేవకుడిగా పని చేస్తున్నారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గంలోని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలకు చక్కటి పరిష్కార మార్గాలను కూడా చూపుతూ.., ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేస్తున్నారు. ఇందులో భాగంగా చిత్తూరు నియోజకవర్గంలోని చిత్తూరు మండలం, దిగువమాస పల్లె అండ్ బ్రిడ్జి, అలాగే గంగాధర నెల్లూరు నియోజకవర్గం, జీడి నెల్లూరు మండలం, చిన్న వెపంజేరి రెవిన్యూ శెట్టి ఫారం గ్రామాలకు సంబంధించి,అండర్ బ్రిడ్జ్ నిర్మాణాలకు ఎంపీ దగ్గుమళ్ళ చూపిన చొరవ వల్ల మార్గం సుగమం కావడంతో.., చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కృషిని ఆ ప్రాంత ప్రజలు కొనియాడారు. ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి పార్లమెంటు సభ్యులు దొరకడం తమ అదృష్టంగా భావిస్తున్నామని చిత్తూరు పార్లమెంటు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# గుండోడు కణం రోడ్డుకు మహర్దశ

**– రెండు కోట్ల 55 లక్షలు రుణాలు మంజూరు – ఎమ్మెల్యే పులివర్తి నాని**

**రామచంద్రపురం మేజర్‌న్యూస్ :** తాటితోపు కండ్రిగ నుంచి కొత్త నెనూరు వరకు నూతనంగా నిర్మించ నున్న గుండోడు కణం రోడ్డుకు మహర్దశ వచ్చింది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదివారం రోడ్డును పరిశీలించి రెండు కోట్ల 55 లక్షలు ఎన్ ఆర్ జి ఎస్ నిధులు మంజూరైనట్లు తెలిపారు. త్వరలోనే రోడ్లు పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ రోడ్డు నిర్మాణం తో 30 గ్రామాల ప్రజలకు తిరుపతికి వెళ్లడానికి సుమారు 7 కిలోమీటర్లు దూరం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ కేసులు నాయుడు, సురేంద్ర నాయుడు, కోరహరి ప్రసాద్ నాయుడు, నరసింహారెడ్డి, మహేష్ నాయుడు, బాల వీరయ్య నాయుడు, ముని రామిరెడ్డి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన

# మంత్రి అనగాని, జిల్లా కలెక్టర్, ఎస్పీ , జేసీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ పండుగని పురస్కరించుకుని జిల్లాలోని ప్రజలు భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ, జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జడ్పీ చైర్మన్, ఎంపీలు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, జే.సి శుభం బన్సల్, డి ఆర్ ఓ నరసింహులు తదితరులు మంగళవారం ఒక ప్రకటనలో క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, ప్రేమ, కరుణ గొప్పతనాన్ని ఏసుక్రీస్తు తన బోధనలు ద్వారా విశ్వ మానవాళికి తెలియ చేసారని, యేసుక్రీస్తు గొప్ప శాంతి దూత, కరుణామయుడు అని, జిల్లాలోని క్రైస్తవులు అందరూ క్రిస్మస్ వేడుకలను ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య ఆనందంగా జరుపుకోవాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.











## ప్రేమ కరుణ శాంతికి ప్రతిరూపమే క్రీస్తు

**– బృందావనం కరస్పాండెంట్ శైలజ కుమారి**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** ప్రేమ కరుణ శాంతికి ప్రతిరూపమే క్రీస్తు అని బృందావనం స్కూల్ కరస్పాండెంట్ శైలజ కుమారి తెలిపారు. చిత్తూరు నగరం లోని స్థానిక సంతపేట నందు గల బృందావనం ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు క్రిస్మస్ వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు క్రిస్మస్ తాత, మేరీ మాత వేషాలను ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శైలజ కుమారి మాట్లాడుతూ శాంతికి ప్రతిరూపమే ఏసుప్రభువు అని అన్ని మతాలవారు కలిసిమెలిసి ఉండటం వలన శాంతియుత వాతావరణం ఏర్పడుతుందన్నారు.

# సర్వే అధికారుల అత్యుత్సాహం ..!

**– రెవెన్యూ సదస్సులో సర్వే సమస్యలే అధికం**

**వి.కోట, మేజర్ న్యూస్:** మండలంలోని వి.కోట గ్రామపంచాయతీలో గ్రామ రెవెన్యూ సదస్సు తాసిల్దార్ పార్వతి అధ్యక్షతన మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించారు. అధికంగా సర్వే సమస్యలే బయటపడ్డాయి.వన్.బి అడంగల్ ఆన్లైన్ నందు పట్టాదారు వివరాలు ఉన్న..భూములకు సంబంధంలేని ఇతరులు చలానా కడితే దాసార్లపల్లి,వి.కోట గ్రామ సచివాలయ సర్వేయర్లు సర్వేలు నిర్వహించడం సదస్సు దృష్టికి వచ్చింది.చట్టవిరుద్ధంగా బోర్డు స్టాండింగ్ ఆర్డర్ ను ఉల్లంఘిస్తూ పట్టాదారు ప్రమేయం లేకుండా బయట వ్యక్తులు చలానా కడితే భూములు ఎందుకు కొలుస్తారు అంటూ తాసిల్దార్,నాయకులు సర్వేయర్లను నిలదీశారు. అత్యోత్సాహాన్ని తగ్గించుకోవాలని చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.ఏళ్ల క్రితం అవసరాలకు భూములు విక్రయించడం. ప్రస్తుతం అడ్డం తిరిగి తమ భూములు ఆక్రమించుకున్నారంటూ పలువురు అర్జీలు సమర్పించారు.భూముల విలువ పెరిగిపోవడంతో విక్రయిదారులు భూముల్లో అక్రమంగా



ప్రవేశిస్తూ తమ సొంత భూములంటూ అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు.ఇలాంటి వారికి రాజకీయ నాయకుల అండ ఉండడం..భూ సమస్యలకు అడ్డాగా మారింది.నైతికతకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అక్రమార్కుల వైపు నాయకులు నిలబడటం దారుణమని పలువురు రైతులు వాపోయారు.ఎస్సీల భూములను అగ్రవర్ణాలు ఆక్రమిస్తూ దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.గ్రామ పంచాయితీకి సంబంధంలేని వ్యక్తులు పదేపదే గ్రామ రెవెన్యూ సదస్సులో పాల్గొని అధికారులను ఇబ్బందులకు గురి చేయడంపై ప్రజలు మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వరునికి వెండి కిరీటం వితరణ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ధనుర్మాస మంగళవారం సందర్భంగా పెనుమూరులోని కన్యకల కొండపై వెలసిన సుబ్రహ్మణ్యేశ్వరునికి దాతలు వెండి కిరీటాన్ని మంగళవారం వితరణ చేశారు .తిరుపతికి పట్టణానికి చెందిన గుప్తా మల్లికార్జున నాయుడు విజయ దంపతులు వారి కుమారులు భాను శేఖర్. డాక్టర్ అభిషేక్ లు 65 వేల రూపాయల విలువ చేసే వెండి కిరీటాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు తారకరామ శర్మ. శివరామశర్మలకు అందజేశారు. అనంతరం మూలవిరాట్ అయిన శ్రీ వల్లి దేవా సమేత సుబ్రహ్మణ్య స్వామికి అర్చకులు పంచామృత అభిషేకం నిర్వహించారు. స్వామివారిని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ధనుర్మాస మంగళవారం కావడంతో ఆలయ ప్రాంగణంలో మహిళా భక్తులు పిండి దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు .ఈ ఉత్సవాలకు ఉభయ దారులుగా మల్లికార్జున నాయుడు విజయమ్మలు. పెనుమూరుకు చెందిన శ్రీనివాసులు అన్నపూర్ణమ్మ. గుంటూరు వాండ్ల ఊరుకు చెందిన వేణుగోపాల్ నాయుడు ఏం గోపాల్ నాయుడు భారతి. తిరిగి రెడ్డి పల్లెకు చెందిన భాస్కర్ నాయుడు సుధా ద్రి. వెదురుకుప్పం మండలం మొరవ గ్రామానికి చెందిన హరి వైడూర్యం దంపతులు ఉబయదారులుగా వ్యవహరించారు. అనంతరం ఆలయ అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ ఉత్సవంలో వందలాది మంది భక్తులు పాల్గొని సుబ్రహ్మణ్యేశ్వరుని దర్శించుకున్నారు.



## ఎమ్మెల్యే థామస్‌కు శుభాకాంక్షలు తెలిపిన మండల నాయకులు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ విఎం థామస్‌కు పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం మండలంలోని తెలుగు తమ్ముళ్లు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే థామస్ దంపతులను చెన్నైలో కలిసి గజమాలతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, దేవళంపేట సోక్రటీస్ కరస్పాండెంట్ గుణశేఖర్, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు బోడి రెడ్డి సుధాకర్ రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ చిరంజీవి నాయుడు ఉన్నారు.

## ఏఈఓ బాలరాజు నాయక్‌కు సన్మానం



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చెక్కునత్తం పంచాయతీ సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ఏఈఓగా పని చేసిన అతనికి రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామకుప్పం మండలంకి పదోన్నతి పొంది బదిలీ అయినా బాలరాజు నాయక్ ని సన్మానించి, అభినందనలు తెలియచేయడం జరిగిందన్నారు. సచివాలయంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ గా ప్రజలకు, రైతులకు సేవలును బాలరాజు నాయక్ అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి,స్థానిక నాయకులు కనకరాజు, మునిరత్నం, తిమ్మప్ప, బీరప్ప, రాము, నాగరాజు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన మహిళలకు సెమీ క్రిస్మస్ కానుకలు



**రేణిగుంట, మేజర్ న్యూస్:** పద్మ మహిళ మండలి ప్రాజెక్ట్ అధికారి జూలియన్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని గురవరాజుపల్లి ఎస్టీ కాలనీలోని సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా గిరిజన మహిళలకు అందరికీ గిరిజన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ పేదవారిలోని దేవుడున్నాడన్న యేసు ప్రభువు మాటలను స్ఫూర్తిగా తీసుకొని పేదవారికి నా వంతు సహాయం చేస్తున్నానని అన్నారు. గిరిజనులకు ఎటువంటి సహాయం చేయడానికి అయినా పద్మ మహిళా మండలి సిద్ధంగా ఉందని తెలిపారు. గిరిజనులు చదువుతూనే సమాజంలో విలువను పొందుతారని కాబట్టి పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించి బాగా చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సుబ్బమ్మ,శీను, అంగన్వాడి కార్యకర్త ధరణి, నాగమ్మ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నగరిలో మొదలైన క్రిస్మస్ వేడుకలు

నగరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం లోని పలు గ్రామాలలో ఉన్న క్రైస్తవ చర్చ్ లలో రెండు రోజులు ముందుగానే సెమీ క్రిస్మస్, క్రిస్మస్ పండుగ వాతావరణం నెలకొందిఈ సందర్భంగా క్రైస్తవ చర్చ్ లను విద్యుత్ దీపాలంకరణతో సుందరంగా ముస్తాబు చేశారు. ఈ నేపథ్యంలో నాలుగు రోజుల క్రితమే చర్చు రంగులు వేయించి, చర్చ్ పరిశర ప్రాంతం నుండి, వీధి ఛివర వరకు పూర్తిగా విద్యుత్ కాంతులలో చూపరులను ఆకట్టుకుంటోంది. అంతే కాకుండా చర్చ్ లోపల డెకరేషన్ కాగితాలతో, బెలూన్లతో, వివిధ రకాల ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. క్రైస్తవ చర్చ్ పరిశర ప్రాంతాల్లో ఎత్తైన క్రైస్తవ క్రిస్మస్ చెట్లను ఏర్పాటు చేశారు. ఈ ప్రత్యేక అలంకారాలతో క్రైస్తవ చర్చిలు మరింత ఆహ్లాదంగా అందంగా మారి... సందర్శకులను ఆకర్షించనుంది.



## చెరువు కట్టకు మరమ్మతులు

**పెళ్లకూరు, మేజర్ న్యూస్:** మండలంలోని పాలచురు చెరువు కట్టను స్థానికులు మరమ్మత్తులు చేసారు. ఇటీవల వర్షాల కారణంగా భారీగా చెరువు కట్ట దెబ్బతింది. దీంతో చెరువులో ఉన్న నీరు పొలాల మీదకు ప్రవహించడంతో కొంతభాగం పొలాలు దెబ్బ తిన్నాయి. ఇది గమనించిన సాగు నీటి సంఘం పాలచురు అధ్యక్షులు అక్కరపల్లి మాధవ్ రెడ్డి చెరువు కట్టకు మరమ్మతులు చేయించారు. చెరువు కట్ట దెబ్బతినకుండా భారీ ఎత్తున ట్రాక్టర్ లతో మట్టి తోలించి చెరువు కట్టను బాగు చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు ఆనందంతో హర్షం వ్యక్తం చేసారు.



## ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు : ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**కేవీబీపురం, మేజర్‌న్యూస్:** సమస్యలు ఎక్కువగా ఉందని అందువల్లే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. కేవీబి పురం మండలంలో రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ప్రజలు తమ గ్రామాల్లో నిర్వహించే ఈ రెవెన్యూ సదస్సులకు హాజరై భూ సమస్యలను అధికారులకు ఆర్జీల రూపంలో విన్నపిస్తే కేవలం 30 రోజుల్లో పరిష్కారం అవుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అలాగే వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు వంతెనలు మరమ్మత్తు పనులు వేగవంతం చేయడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును స్థానిక నాయకులు కార్యకర్తలు వేగవంతం చేయాలని కే వి బి పురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి జయరాం రెడ్డి సుబ్బారెడ్డి మనీ బాలాజీ కంద స్వామి చెంగారెడ్డి నంది కేసులు పాల మంగళ రమేష్ జనసేన మండల అధ్యక్షుడు థామస్ ముని శేఖర్ పాల్గొన్నారు.



## చైతన్య టెక్నో స్కూల్‌లో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు మంగళవారం స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా భేటీ సమాన్ రెస్పెక్ట్ గర్ల్స్ అను కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ఆఫీసర్ కల్పన అధ్యక్షతన నిర్వహించారు ఆమె మాట్లాడుతూ ఆడపిల్లల్ని ఎలా గౌరవించాలి ,మహిళా సాధికారత, సమాజానికి ఆడపిల్లల ప్రాముఖ్యత, నేటి సమాజంలో ఆడపిల్లలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్ పుంగనూరు శ్రీ చైతన్య ప్రిన్సిపల్ మనోజ్ కుమార్, అధ్యాపకులు, బాల బాలికలుసిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి హత్య కేసులో ముగ్గురు అరెస్ట్ ఒకరి పరారీ



**పుంగనూరు మేజర్ న్యూస్:** మండలంలోని చంద్ర మాకులపల్లి పంచాయతీ బోయకొండ తారురోడ్‌లో గల భూముల గడ్డలో ఈనెల 20వ తేదీ లభ్యమైన గుర్తుతెలియని వ్యక్తి హత్య కేసును ఎస్పిమణికంఠ చందోల డిఎస్పి ప్రభాకర్ ఆదేశాల మేరకు పుంగనూరు సిఐ శ్రీనివాసులు తమ సిబ్బందికలిసి ఈనెల 23వ తేదీ రాత్రి 8 గంటల ప్రాంతంలో ముద్దాయిలుగా గంగుల్ రెడ్డి అమర్నాథ్ రమేష్ ను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నేరానికిఉపయోగించిన ఒక ఆటోను స్వాధీనం చేసుకొని హత్యక గల కారణాలను ముద్దాయి నుండి తెలు సుకుని మంగళవారం విలేకరుల సమావేశంలో వివరించారు చనిపోయిన వ్యక్తి సోమశేఖర్ రెడ్డి అని చంపించింది అతని తండ్రి గంగుల్ రెడ్డి అని హత్య చేయడానికి కారణాలు ఏమిటంటే సోమశేఖర్ రెడ్డి అతని చిన్నప్పటినుండి చెడు అలవాట్లకు అలవాటు పడి మద్యానికి బానిసై మద్యం తాగి వచ్చి వాళ్ళ ఇండ్లలో వాళ్లతో మరియు వాళ్ళ గ్రామంలో అందరితో గొడవలు పడుతూ తిరుగుతూ ఇంట్లో వాళ్ళను కొడుతూ మందు తాగడానికి డబ్బులు ఇమ్మని లేకుంటే చంపేస్తా అని బెదిరించేవాడు గతంలో అతని భార్య పిల్లలను కూడా చంపాడని ఇప్పుడు మరల పెళ్లి చేయాలని తల్లిదండ్రులు వేధిస్తుండే వాడనిఅందుకు తన తండ్రి గంగుల్ రెడ్డి తన కొడుకు సోమశేఖర్ని చంపేస్తేఈ బాధలు ఉండవని గంగుల్ రెడ్డికి తెలిసిన గానుగుల గడ్డకు చెందిన అమర్నాథ్ కి 35 వేల రూపాయలు డబ్బులు ఇచ్చి తన కొడుకుసోమశేఖర్ని చంపమని చెప్పాడు అన్నారు తరువాత అమర్నాథ్ పథకం ప్రకారం రమేష్ పనింద్ర నాయకులతో కలిసి సోమశేఖర్ని అమర్నాథ్ కి చెందిన ఆటోలో బోయకొండ రిజర్వ్ ఫారెస్ట్ లోకి తీసుకువెళ్లి అక్కడ విచక్షణ రహితంగా రాళ్లతో కొట్టి చంపేసి అక్కడే ఉన్న గొంతులో పడేసి ఎవరికి కనపడకుండా ఉండేందుకు శవంపై బోధ గడ్డిని కప్పి వచ్చామని ఈ విషయాన్ని గంగులు రెడ్డికి చెప్పారన్నారు ఈ హత్య కేసులోఇప్పటికే ముగ్గురినిఅరెస్ట్ చేశామని ఒక వ్యక్తి పరారీలో ఉన్నారన్నారు అతని కూడా తొందర్లోనే పట్టుకుని కోర్టుకు హాజరు పరుస్తామన్నారు

## ఉపాధి హామీ పనులు పరిశీలన



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను శనివారం స్థానిక పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ, ఏపిఓ మురుగేష్ తో కలిసి పరిశీలించారు. లింగాపురం, పెద్దపంజాణి గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఉపాధి ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి కూలీల హాజరు నమోదు, జరుగుతున్న పనుల తీరును పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు.

## కాణిపాక ఆలయ ఈఓని కలిసిన జనసేన నాయకుడు మహేష్

**ఐరాల మేజర్‌న్యూస్:** శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ఈఓగా బాధ్యతలు చేపట్టిన కె.పెంచల కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో, తదితరులు...జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో మాట్లాడుతూ పెంచల కిషోర్ ఆధ్వర్యంలో శ్రీ స్వయంభు కాణిపాక వరసిద్ధి దేవస్థానం మరింత రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చెందాలని గతంలో జడ్పీసీఈఓగా, ఆర్డీవోగా పని చేసిన విశిష్ట అనుభవం కలిగిన పెంచల కిషోర్ కాణిపాక దేవస్థానానికి ఈఓగా రావడం శుభసూచకమని, అనేక విభాగాల్లో ప్రత్యేక అనుభవం ఉన్న ఇలాంటి అధికారుల ద్వారా కాణిపాక దేవస్థానం అభివృద్ధి చెందడానికి ఆవశ్యకత ఎక్కువగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐరాల మండలం ప్రధాన కార్యదర్శి చైతన్యకుమార్, జనసేన నాయకులు శ్రీకాంత్,ప్రముఖ సోషియల్ ఇన్ఫ్లుయెన్సర్ పిఎస్పికే తేజ తదితరలు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్లో క్రిస్మస్ వేడుకలు



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పిల్లలందరూ శాంతా క్లాజ్. ఫైరీస్ వేషధారణలో వచ్చారు. స్కూల్ కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి క్రిస్మస్ గురించి స్నేహం శాంతికి ప్రతికైనా శాంటా క్లాజ్ గురించి పిల్లలతో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్. కాలేజ్ యాజమాన్యం. ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

## క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** ప్రేమ, సద్భావన, శాంతి, అనేవి ఏసుక్రీస్తు మానవాళికి అందించిన గుణాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు మీడియా సమావేశానికి తెలిపారు. దానధర్మాలకు, ఆలంబనగ నిలవాలని క్రిస్మస్ మానవాళి జీవితాలలో ప్రేమ, శాంతి, నింపాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆయన క్రైస్తవలకు తెలిపారు. సర్వ మాన వాళికి, శాంతి సందేశాన్నిచ్చిన యుగకర్త యేసు క్రీస్తు జన్మదిన ప్రపం చానికి పండుగ దినమని ఆయన తెలిపారు. క్రైస్తవలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా ఏ.ఆర్.కుమార్



**పలమనేరు, మేజర్‌న్యూస్:** రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ చిత్తూరు జిల్లా అధ్యక్షులుగా పలమనేరుకు చెందిన ఉపాధ్యాయులు ఏ.ఆర్.కుమార్ నియమితుల య్యారు. రిజర్వేషన్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర ఆదేశాలు మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగభూషణం ఈ మేరకు నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఏ.ఆర్.కుమార్ గతంలో అన్ని సంఘాలలో పని చేసిన అనుభవాల రీత్యా ఆర్.ఈ.ఎఫ్ నందు మహాత్మా జ్యోతిభాపూలే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో పని చేయనున్నారని డాక్టర్ నాగభూషణం తమ ఆశాభావం వ్యక్తంచేశారు. జిల్లాలో ఆర్ఈఎఫ్‌ని బలోపేతం చేసి రిజర్వేషన్ ఉద్యోగుల సమస్యలపై తీవ్ర కృషి చేయడానికి త్వరలో జిల్లాలోని అన్ని తాలూకా మండలం కమిటీలు వేయనున్నట్లు ఈ సందర్భంగా జిల్లా నూతన అధ్యక్షులు ఏఆర్. కుమార్ తెలిపారు. అదే రీతిలో నాపై నమ్మకముంచి ఈ పదవి అప్పగించిన రాష్ట్ర ఆర్.ఈ.ఎఫ్ ప్రతినిధుల బృందానికి ఏఆర్.కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన నాయకుల అన్నదానం



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** జనసేన మండలాధ్యక్షుడు విరుపాక్షి జన్మదిన సందర్భంగా గోకుల్ సర్కుల్లో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర మంగళవారం జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి, హరినాయక్, బాలాజీ నాయక్, బొట్టు శీను అన్నదాన కార్యక్రమం చేశారు వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరాడంబరుడు నిత్య కృషి వలుడు త్యాగశీలి దయామయుడు అయిన మా అన్న విరుపాక్షి మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యకు చాకచక్యంగా పరిష్కారం



**వి.కోట, మేజర్‌న్యూస్:** పూర్వికులు ఆస్తి.. ఆక్రమణలకు పాల్పడ్డారు...సర్వే చేయించండి... ఆక్రమణలు తొలగించండి.... న్యాయం చేయండి.... అంటూ రెండేళ్లుగా ఓ యువతి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ... తిరిగింది.... ఎవరూ పట్టించుకోలేదు...తాసిల్దార్ దీర్ఘకాలిక సమస్యను చాకచక్యంగా పరిష్కారం చూపారు. వివరాల్లోకెళ్తే మండలంలోని నేర్నిపల్లి గ్రామపంచాయతీ మిట్టూరు గ్రామానికి చెందిన సంయుక్త వాళ్ళ తల్లికి పూర్వీకుల నుంచి ఆస్తి సంక్రమించింది. కొంత భూమి ఆక్రమణకు గురైంది. సర్వే చేపట్టి ఆక్రమణలు తొలగించాలని బాధితులు రెండేళ్లుగా రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగారు. నాయకులకు విన్నవించారు. ఫలితం లేకుండా పోయింది. వీ.కోట తాసిల్దార్ పార్వతీ దృష్టికి తీసుకువచ్చింది. న్యాయం చేయాలంటూ విన్నవించింది. తహశీల్దార్ పోలీసుల ఆధ్వర్యంలో సర్వే అధికారులతో సర్వే చేయించారు. కొంత స్థలం ఆక్రమణకు గురైంది. ఆక్రమణదారులతో చర్చించారు. ఇరువర్గాల మధ్య రాజీ కుదరడంతో సమస్యకు అడ్డుకట్ట పడింది. దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యను దగ్గరుండి పరిష్కారం చేసిన తహశీల్దార్‌ను పలువురు ప్రశంసించారు. బాధితులు తాసిల్దార్ కు కృతజ్ఞతలు తెలిపారు.ప్రజలు నైతిక విలువలకు కట్టుబడి జీవనం సాగించాలని తాసిల్దార్ సూచించారు.

## వైభవంగా గొబ్బెమ్మ గ్రామోత్సవం



**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ధనుర్మాసం సందర్భంగా గొబ్బెమ్మ ఉత్సవ విగ్రహాన్ని పలు రకాలు పుష్పాలతో శోభామయంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గొబ్బెమ్మ నగరోత్సవాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్స్ ఇన్స్పెక్టర్ హరి బాబు యాదవ్. దేవస్థానం అధికారులు. సిబ్బంది. భక్తులు పాల్గొన్నారు.

## శ్యామ్ బెనగల్ మృతికి ప్రజానాట్య మండలి సంతాపం



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత,ప్రముఖ సినీ దర్శకుడు శ్యాం బెనగల్ మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి సీనియర్ నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు,రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి.చంద్రనాయక్,చిన్నం పెంచలయ్యలు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో సంతాపాన్ని ప్రకటించారు అభ్యుదయ భావజాలం కలిగిన శ్యాం బెనగల్ మృతి చెందటం కళారంగానికి తీరని లోటని,ఎన్నో సామాజిక ప్రయోజనంతో కూడుకున్న చిత్రాలకు ఆయన పని చేశారని ఈ సందర్భంగా వారు తెలిపారు. ప్రజానాట్యమండలి కార్యకలాపాల పట్ల సానుకూల దృక్పథంతో వారు ఉండేవారని తెలిపారు. తన ప్రతిభ ప్రతీకగా పద్మశ్రీ పద్మభూషణ్, అవార్డులతో పాటు ఏడుసార్లు జాతీయ అవార్డులు కూడా అందుకున్నారు. ఈ లెజెండరీ డైరెక్టర్ 2003లో ఇందిరా గాంధీ జాతీయ సమైక్యతా పురస్కారం 2013లో ప్రఖ్యాత అక్కినేని నాగేశ్వరరావు అవార్డు, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు ఇలా ఎన్నో ప్రతిష్టాత్మక పురస్కారాలు కీర్తి కిరీటంలో నిలిచాయని అన్నారు. ఆయన మృతికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

## మద్యం బాటిళ్లు స్వాధీనం-ఇద్దరి అరెస్ట్



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ లపై దాడులు నిర్వహించి మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకుని ఇద్దరి వ్యక్తులను అరెస్టు చేసినట్లు వెదురుకుప్పం ఎస్సై వెంకటసుబ్బయ్య మంగళవారం తెలిపారు. మండలంలోని కొండ కిందపల్లి గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని సమాచారం మేరకు తమ సిబ్బందితో దాడులు నిర్వహించగా నరసింహారెడ్డి, మల్లికార్జున రెడ్డిల నుండి 37 మద్యం బాటిలను, కర్ణాటక రాష్ట్రానికి చెందిన 51 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇరువురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

## శ్రీచైతన్యలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ధర్మరాజుల స్వామి ఆలయం సమీపంలో గల శ్రీచైతన్య పాఠశాలలో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకులను పురస్కరించుకుని విద్యార్థులు శాంతాక్లజ్ వేషంలో అలరించారు. క్రిస్మస్‌కు సంబంధించి వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాటు బాంబులు స్వాధీనం : వ్యక్తి అరెస్ట్



**గుడిపాల, మేజర్‌న్యూస్:** నాటు బాంబులు స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్ట్ చేసినట్లు గుడిపాల ఎస్సై రామ్మోహన్ మంగళవారం మీడియాకు తెలిపారు. ఎస్సై కథనం మేరకు మండలంలోని బసవాపల్లి గ్రామ పంచాయతీ రెట్టగుంట గ్రామానికి చెందిన వేలు తన ఇంటి వద్ద నాటు బాంబులు ఉన్నాయని స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్ఐ తన బృందంతో కలిసి హుటా హుటిన వేలు ఇంటిని తనిఖీ నిర్వహించగా వేలు ఇంటి మిద్దె పైన 7 బాంబులను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని ఎస్సై తెలిపారు. దీనిపైవేలు అదుపులోకి తీసుకొనివిచారించగా కాట్పాడి కరసమంగళం గ్రామంలోని గుర్తుతెలియని యానాదుల వద్ద నుండి నల్లమందు, గన్ పౌడర్ ను కొనుగోలు చేసి తన ఇంటి వద్ద నాటు బాంబులు తయారు చేసి అడవి జంతువులకు పెడుతున్నానని, అవి చనిపోతే వాటి మాంసాన్ని అమ్ముకుంటానని తెలపడంతో ఇతనిని అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ తెలిపారు. సమాచారం తెలిపిన వారి విషయాన్ని గోప్యంగా ఉంచుతామన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు...



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** రోసా మెస్టిక ఇండో జర్మన్ స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా డా. మహేష్, డా. క్రాంతి పాల్గొన్నారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛంద సేవా కార్యక్రమంలో భాగంగా కుప్పం పట్టణంలోని పేదలకు స్వెటర్లు దుప్పట్లు వితరణ చేసినట్లు పాఠశాల వ్యవస్థాపకరాలు రూబీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిస్మస్ అనేది ప్రతి ఒక్కరు సంతోషంగా, వేడుకగా జరుపుకునే పండుగని ఈ పండుగ ప్రతి ఇంటిలోను జరుపుకునే పండుగ అని తెలిపారు. ప్రతి ఏడాది క్రిస్మస్ పండుగ సందర్భంగా కుప్పం ప్రాంతంలో తమ పాఠశాల తరఫున తమ విద్యార్థులతో పల సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలుపుతూ విద్యార్థులకు ఇలాంటి సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఉన్న సమస్యలు కష్టాల నడుమ ఉన్నటువంటి ప్రజలను చూసి భవిష్యత్తులో వారు కూడా కష్టాల్లో ఉన్నటువంటి ప్రజలకు అండగా ఉంటారని ఉద్దేశంతో తమ విద్యార్థులతో ఈ కార్యక్రమాలు చేపట్టిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులకు పాల్గొన్న డా. మహేష్, డా. క్రాంతి మాట్లాడుతూ పాఠశాల అనేది కేవలం విద్యకె పరిమితం కాకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు పాఠశాల ద్వారా చేయించడం ఎంతో గొప్ప విషయం అని, దీని ద్వారా విద్యార్థుల్లో సేవాభావం అనేది అలవర్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎడ్ల బండి బోల్తా : ఎద్దు మృతి - ప్రాణాలతో బయటపడ్డ తండ్రీ కొడుకులు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఇసుక కోసం స్వర్ణముఖి నదిలో దిగిన ఎడ్ల బండి నీటి ప్రవాహానికి కొట్టుకుపోగా ఓ ఎద్దు ప్రాణాలు కోల్పోయిన విషాదకర ఘటన మంగళవారం శ్రీకాళహస్తి రూరల్ మండలం పరిధిలో బూరగమాను కండ్రిగ వద్ద చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి పట్టణంలో ఏఎంపుత్తూరుకు చెందిన కళత్తూరు చంద్రయ్యది నిరుపేద కుటుంబం. ఎడ్ల బండి సాయంతో కూలీ, నాలీ పనులు చేసుకుంటూ రోజువారీ కూలీగా కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో బూరగమానుకండ్రిగ వద్ద ఉన్న స్వర్ణముఖి నది నుంచి ఇసుకను తీసుకొచ్చేందుకు డిగ్రీ చదువుతున్న కుమారుడు మునిబాలాజీతో కలిసి వెళ్ళాడు. నదిలోని ఇసుక మేట వద్దకు చేరుకునే క్రమంలో నీటి ప్రవాహాన్ని అంచనా వేయక ఉధృతికి ఎడ్ల బండి కొట్టుకుపోయింది. ప్రవాహ వేగానికి ఎడ్ల బండి ఫల్టీలు కొట్టడంతో కాడెకు ఉన్న ఎద్దుల్లో ఒకటి మరణించింది. తండ్రీ కొడుకులకు ఈత రావడంతో ప్రాణాలతో ఒడ్డుకు చేరారు. స్థానికుల సాయంతో బండిని కూడా ఒడ్డుకు చేర్చారు. మరణించిన ఎద్దు నది మధ్యలోని ముళ్ల పొదల్లో చిక్కుకోవడంతో జేసీబీ సాయంతో ఒడ్డుకు చేర్చే ప్రయత్నం చేస్తున్నారు. తమ ఉపాధికి జీవనాధారమైన ఎద్దును కోల్పోవడంతో నది వద్ద చంద్రయ్య కన్నీరుమున్నీరై విలపించడం అందర్నీ కలచి వేసింది.

**ప్రభుత్వం ఆదుకోవాలి:** అంగేరి పుల్లయ్య

ఇసుక కోసం వెళ్లి జీవనాధారమైన ఎద్దును కోల్పోయిన చంద్రయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య కోరారు. కాడెద్దుల విలువ రూ. 1.20 లక్షలు కాగా మరో ఎద్దున కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత చంద్రయ్య వద్ద లేదన్నారు. చంద్రయ్య లాగే మరో వందకుటుంబాల వరకు పట్టణంలో ఎడ్ల బండ్లను నమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. వర్షాలు, నదిలో నీటి ప్రవాహం తగ్గే వరకు వారికి ఇల్లు గడవడం కష్టతరమవుతుందన్నారు. అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం భృతి కల్పించాలని కోరారు.

## ఎమ్మెల్యే థామస్‌కు అభినందనలు



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రభుత్వ విప్, గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వి ఎం థామస్ ను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి భీమినేని చిట్టిబాబు నాయుడు ఆధ్వర్యంలో పలువురు అభినందించారు. ఎమ్మెల్యే థామస్ పెళ్లిరోజును పురస్కరించుకొని ఎమ్మెల్యే దంపతులను కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. అభినందించిన వారిలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గురుసాల కిషన్ చంద్, నియోజకవర్గ ఏసీ సెల్ అధ్యక్షులు గుండయ్యలు ఉన్నారు.

## మదర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాలలో ఐబీఎం నైపుణ్య శిక్షణ



**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ రెండవ, మూడవ సంవత్సరపు విద్యార్థులకుఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో ఏడు -నెట్ వారు ఐబీఎం కంపెనీ వారిచే నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఈ కార్యక్రమానికిఈడు -నేట్ తరపున ఎం అశ్విని కుమార్ రిసోర్స్ పర్సన్ గా విజయవాడ నుండి విచ్చేసిన ఈ కళాశాల విద్యార్థులకు ఐబీఎం స్కిల్ బిల్డ్ అనే వెబ్సైట్ ద్వారా ఆన్లైన్ కోర్సులు ఏ విధంగా చేసుకోవాలో సర్టిఫికెట్ కోర్సులు ఏ విధంగా పూర్తి చేయాలో వివరించారు.ఈ వెబ్ సైట్ లో సుమారు 10వేలు కోర్సులు ఉన్నాయని తెలిపారు. ఈరోజు జరిగిన కార్యక్రమాల వివరాలు రాబోయే వారం రోజులపాటు విద్యార్థులకు అందుబాటులోఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబుతో పాటు చైర్మన్ ఎంఆర్ సునీల్, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంతరెడ్డి, ప్లేస్మెంట్ అధికారిరెడ్డి ప్రసాద్, హెచ్ఓడిలు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# జనవరి నుంచి మూడు డీసిల్టేషన్ పాయింట్ల నుండి ఉచిత ఇసుక

**ఇసుక అక్రమ రవాణా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు: కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నూతన ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజలకు అందుబాటులోకి పారదర్శకంగా ఇసుక అందేలా, ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం ఆశించకుండా పలు చర్యలు చేపట్టిందని, వచ్చే నెల మొదటి వారం నుండి జిల్లాలో మూడు డీసిల్టేషన్ పాయింట్ల నుండి సుమారు 1,37,686 మెట్రిక్ టన్నుల ఇసుక స్టాక్ యార్డు పాయింట్ల నందు పారదర్శకంగా ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం కలెక్టర్ ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, జెసి శుభం బన్సల్‌లతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజలకు అందుబాటులోకి పారదర్శకంగా ఇసుక అందేలా ప్రభుత్వానికి ఇసుక ద్వారా ఎలాంటి ఆదాయం ఆశించకుండా పలు చర్యలు చేపట్టిందని, ఈ ఉచిత ఇసుక విధానంలో గత మాసాలలో పలు డిపోలు ద్వారా ఇసుక అందుబాటులో ఉంచగా ప్రజలు వినియోగించుకున్నారని తెలుపుతూ జిల్లాలో గుర్తించిన మూడు డీసిల్టేషన్ పాయింట్లలో రెండు పెళ్లకూరు మండలంలో మరొకటి గూడలి కోట మండలంలో ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు వచ్చాయని అధికారులు తెలుపగా, స్వర్ణముఖి నది పరీవాహక ప్రాంతలో తొందర్లో పాలచూర్ అనికట్ అప్ స్ట్రీమ్ పుల్లూరు గ్రామం, పెళ్లకూరు మండలం నందు 1.920 హెక్టార్‌లలో 28782 క్యూబిక్ మీటర్లు, 43173 మెట్రిక్‌టన్నులు అందుబాటులో ఉంటుందని, పాలచూరు అనికట్ డౌన్‌స్ట్రీమ్, దిగువ కలువకూరు గ్రామం పెళ్లకూరు మండలంలో 1.821 హెక్టార్‌లలో 27309 క్యూబిక్ మీటర్లు, 40963 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంటుందని, స్వర్ణ ముఖి బ్యారేజి సమీపంలో గూడలి గ్రామం, కోట మండలం నందు 2.300 హెక్టార్‌ల విస్తీర్ణంలో 35700 క్యూబిక్ మీటర్లు, 53550 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులోకి రానున్నదని తెలిపారు. డీ సిల్టేశన్ పాయింట్ వద్ద ఇసుక తోడడానికి, రవాణాకు ఏజెన్సీ ని అపాయింట్ చేయడం జరిగిందని అన్నారు. అక్కడ నుండి వినియోగదారులు ఆన్లైన్‌లో ఇసుక బుక్ చేసుకుని లేదా నేరుగా వెళ్లి ఇసుక కమిటీ నిర్ధారించిన నామ మాత్రపు రుసుము మేరకు ఇసుక తీసుకు వెళ్లాల్సి ఉంటుందనీ తెలిపారు. స్టాక్‌పాయింట్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు, పోలీస్ గస్తీ, పోలీస్ చెక్‌పోస్ట్ పాయింట్ ఏర్పాటు, గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది విధులు కేటాయించడం, అలాగే రెవెన్యూ శాఖ నుండి అధికారిని ఇంఛార్జి ఏర్పాటు, పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఇసుక డీసిల్టేషన్ పాయింట్లను సంబంధిత ఆర్టీవోలు తనిఖీ చేయాలని తెలిపారు. ఇసుక కొరకు వచ్చే వాహనాలు ఎక్కువ సమయం వేచి ఉండేలా లేకుండా త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రజలకు పాదర్శకంగా ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీ డీఎల్‌ఎస్సి కమిటీ సభ్యులకు సూచించారు. పట్టా భూమి లేదా డికేటి భూమి నందు ఇసుక దరఖాస్తుదారుల ప్రదేశాలను మరో మారు డిఎల్ ఎస్సి సభ్యులు పరిశీలించి నివేదికసమర్పించాలని కలెక్టర్ సూచించారు. ఇసుక రుసుము, ట్రాన్స్పోర్ట్ తదితర వాటి వివరాలు అన్ని సచివాలయాల్లో, తహసీల్దార్, ఎంపిడిఓ, పోలీస్ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని తప్పక చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో తడ, గాదంకి, సురుటుపల్లి బార్డర్ చెక్పోస్టులలో పోలీసు, రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా తనిఖీ నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీకాళహస్తి భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, గూడూరు ఏడి శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరావు, జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి మురళీమోహన్, జిల్లా పంచాయతీ అధికారిని సుశీల దేవి, డిడి గ్రౌండ్ వాటర్ నాగమల్లేశ్వర రావులు ప్రత్యక్షంగా పాల్గొనగా గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ఆర్డీఓ సూళ్లూరుపేట కిరణ్మయి, పలువురు సంబంధిత అధికారులు వర్చువల్‌గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధుని సేవలో రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ హర్షవర్ధన్



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ వరసిద్ధి వినాయకస్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీవెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ హర్షవర్ధన్ మంగళవారం ఉదయం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శనార్ధం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్, ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపరింటెండెంట్ వాసు, వేద పండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులు అశ్వీరచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేష వస్త్రాలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ బాలాజీ నాయుడులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం గురించి మాట్లాడే అర్హత కరుణాకర్ రెడ్డికి లేదు : ఎమ్మెల్యే

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** స్థానిక చిన్నబజారు వీధిలోని గాలిగోపుర మఠాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం సాయంత్రం పరిశీలించారు. ఈఓ మునికృష్ణ మూర్తి ఎమ్మెల్యేకి స్వాగతం పలికి మఠం ఆవరణలోని శ్రీకృష్ణని ఆలయంలో పూజలు నిర్వహించారు. పూజారులు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఆశీర్వదించారు. అనంతరం మఠం ఆవరణను పరిశీలించారు. వర్షాకాలంలో భవనం లీకేజిల కారణంగా ఇబ్బందులు పడుతున్నట్లు ఈఓ ఎమ్మెల్యేకు వివరించారు. కోటి రూపాయలతో మఠంలో మరమ్మత్తులు చేయించాలన్న ప్రతిపాదనలు రెండేళ్ళుగా పెండింగ్‌లో ఉన్నట్లు ఈఓ ఎమ్మెల్యేకి వివరించారు. క్రీస్తుశకం 1413లో స్థాపించిన గాలిగోపుర మఠం చరిత్ర ఘనమైనదని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. దేవాదాయ శాఖ ఆధీనంలో నడుస్తున్న ఈ మఠం మరమ్మత్తులకు కోటి రూపాయలు టిటిడి అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. కాగా అన్నమయ్య విగ్రహానికి శాంటక్లాస్ టోపీ పెట్టడం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఆకతాయల పనిని ఏదో పెద్ద అపచారం జరిగిందంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి రాద్ధాంతం చేయడం తగదని ఆయన అన్నారు. గత ఐదేళ్ళ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో దేవాలయాల్లో జరగని అపచారం లేదని ఆయన అన్నారు. రథాలు తగలబెట్టడం, దేవుడి విగ్రహాల తలలు తెగ్గొటడం వంటివి లెక్కలేనన్ని జరిగాయన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదాలకు వాడే నెయ్యి కల్తీ కరుణాకర్ రెడ్డి ఛైర్మన్ గా ఉండగానే జరిగిందని ఆయన చెప్పారు. కరుణాకర్ రెడ్డి సనాతన ధర్మంపై మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు సనాతన ధర్మం కాపాడటానికి కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు రాజా రెడ్డి, ఆకేపాటి సుభాషిణి, ఆర్కాట్ కృష్ణప్రసాద్, దినేష్ జైన్, ఆముదాల వెంకటేష్, వినోద్, మావిళ్ళ సుధాకర్, టిడిపి నాయకులు ఆముదాల తులసి రామ్, జయకుమార్, చుక్కల దాము, రవి శంకర్ యాదవ్, బిజేపి వరప్రసాద్ పాల్గొన్నారు.



## శ్రీవారి భక్తులకు మరింత నాణ్యమైన సేవలు

**స్విమ్స్‌కు జాతీయ హెూదాకు సిఫార్సు టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడు**



**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బిఆర్.నాయుడు అధ్యక్షతన, టీటీడీ ఈవో జె.శ్యామల రావుతో కలిసి మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలిలా ఉన్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీ ఆలయాలు, ఆస్తుల కోసం అవసరమైన సూచనల కొరకు నిపుణులతో కమిటీ ఏర్పాటుకు ఆమోదం. ఈ కమిటీ ఇచ్చే రిపోర్టు ప్రకారం తదుపరి చర్యలు తీసుకునేందుకు నిర్ణయించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సూచనలమేరకు దేశంలోని ప్రముఖ ప్రాంతాల్లో వేంకటేశ్వర స్వామివారి ఆలయాలు నిర్మించేందుకు కమిటీ ఏర్పాటుకు ఆమోదం. స్విమ్స్ ఆసుపత్రిలో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జాతీయ హెూదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కాలినడక దారులలో వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించేందుకుగాను అవసరమైన సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, నర్సులు, పారా మెడికల్ సిబ్బంది, అత్యా ధునిక వైద్య పరికరాలు ఏర్పాటుకు ఆమోదం. తిరుమలలోని బిగ్, జనతా క్యాంటిన్‌ల నిర్వహణ, మరింత నాణ్యంగా ఆహార పదార్థాలు తయారు చేసేందుకు దేశంలోని ప్రముఖ సంస్థలకు క్యాంటీన్ల నిర్వహణ లైసెన్సుల జారీలో నూతన విధానం అమలుకు ఆమోదం. తిరుమల అన్నప్రసాద విభా గంలో మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు అందించేందుకు SLSMPCద్వారా కాంట్రాక్ట్ ప్రాతిపదికన వివిధ విభాగాలలో 258మంది సిబ్బందిని తీసుకునేందు కు ఆమోదం. కంచికామకోటిపీఠం ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహిస్తున్న సాంప్రదాయ పాఠశాలకు ఎస్వీ విద్యాదాన ట్రస్టు నుండి రూ.2కోట్లు ఆర్థిక సాయం చేసేందుకు ఆమోదం. శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తుల ఆరోగ్యం దృష్ట్యా ఆహార పదార్థాలను తనిఖీ చేసేందుకు టీటీడీలో ఫుడ్‌సెఫ్టి విభాగం ఏర్పాటుతో పాటు అందుకు అనుగుణంగా సీనియర్ ఫుడ్‌సేఫ్టిఆఫీసర్ పోస్టును కార్పొరేషన్ ద్వారా భర్తీ చేసేందుకు ఆమోదం. శ్రీవారి దర్శనానికి సర్వ దర్శనం క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల సౌకర్యార్థం ఆల్వార్ ట్యాంక్ విశ్రాంతి భవనాల నుండి బాటగంగమ్మ సర్కిల్ మధ్యలో రూ.3.36కోట్లతో 6టాయిలెట్ బ్లాక్స్ నిర్మిం చేందుకు ఆమోదం. ఒంటిమిట్ట కోదండ రామాలయంలో విమానగోపురానికి రూ.43లక్షలతో బంగారు కలశం ఏర్పాటు చేయాలని నిర్ణయం. ముంబైలో పద్మావతి అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థానిక సిడ్కో కేటాయించిన 3.60ఎకరాల స్థలానికి నిర్ణయించిన రూ.20కోట్లకుపైగా ఉన్న లీజు ధరను తగ్గించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని నిర్ణయం. ఈ సమావేశంలో అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, పలువురు బోర్డు సభ్యులు, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీధర్ పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారం ఉదయం అమ్మవారికి, పాలు, పెరుగు ,తేనె, హరిద్రవం, పసుపు, కుంకుమ అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద మహిళలు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్వేటి నగర వాస్తవ్యులు రేవతి రాజేష్ కుమారుడు చిరంజీవి నితిన్ కి ఆలయ వద్ద తులాభారం నిర్వహించడం జరిగినది. ఈ తులాభారం ద్వారా దేవస్థానమునకు 3700/- చిరంజీవి నితిన్ తల్లిదండ్రులు తమ ముడుపు చెల్లించుకున్నారు. ఈ నగదును దేవాలయ కార్యక్రమాలకు వినియోగించనున్నట్లు దేవస్థానం అధ్యక్షులు కె ప్రసాద్, తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, భక్తులు మహిళలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కార్యకర్త అనారోగ్యంతో మృతి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ పెద్ద దళితవాడలో అంగన్వాడీ కార్యకర్తగా పనిచేస్తున్న చిన్న కుట్టెమ్మ 55 అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతి పట్ల అంగన్వాడి సిబ్బంది మృతదేహా నికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈమె మృతి పట్ల తీరని లోటు అన్నారు.

## సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 26వ తేదీ సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని నియోజక వర్గ కార్యదర్శి జన మాల గురవయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ



ఎర్రజెండా నాయకత్వన శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలపై పోరాటాలు, భూ పోరాటాలు నిర్వహించే పేద ప్రజలకు భూమిని పంచడం భూమికోసం ,భుక్తి కోసం, కార్మిక వర్గాల సమస్యలపై అనేక పోరాటాలు చేసినటువంటి ఘనత సిపిఐకి దక్కుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా 26వ తేదీన నియోజకవర్గంలో ఉన్నటువంటి సిపిఐ అన్ని శాఖలలో పార్టీ జెండా ఆవిష్కరణలు చేయాలని, ర్యాలీలు సభలు నిర్వహించి పార్టీ వంద సంవత్సరాలు చరిత్రను ప్రజలకు తెలియజేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు తులసరాజన్ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి రూరల్ మండల కార్యదర్శి మించల శివకుమార్, తొట్టంబేడు మండల కార్యదర్శి శ్రీనివాసులు ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు చారుశీల, నియోజకవర్గ నాయకులు గురవయ్య ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు మురళి, నరసింహారావు, నాయకులు ముని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# హోం మంత్రి అమిత్ షా తక్షణం రాజీనామా చేయాలి

### - కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్
### - జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** కేంద్ర హోం మంత్రి అమిత్ షా దళితుల ఆరాధ్య దైవమైన అంబేద్కర్ పై రాజ్యసభలో అవమానకర రీతిలో మాట్లాడటం దుర్మార్గమని, హోం మంత్రి పదవికి ఆయన అనర్హుడని, వెంటనే ఆ పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాలగురవం బాబు, నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబుల ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ కార్యక్రమం జరిగింది. తిరుచానూరు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద నుంచి ర్యాలీగా తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంవద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు బాల గురవం బాబు మాట్లాడుతూ దళితుల ఆరాధ్య దైవం అంబేద్కర్ అని చెప్పారు. పేద, బడుగు, బలహీన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ఎదగడానికి రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆ మహానుభావుడు పేరు తలుచుకోని దళితులు లేరని అన్నారు. ఆయన పేరు స్మరించవద్దు అన్నట్లుగా అమిత్ షా రాజ్యసభలో చెప్పడం దుర్మార్గమన్నారు. పీడిత వర్గాలకు అంబేద్కర్ దేవుడన్న విషయం గుర్తించాలన్నారు. తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ తన మిత్రుడు అదానీని కాపాడుకోవడానికి అమిత్ షా ప్రజల దృష్టిని మరల్చడానికి అంబేద్కర్ను అవమానకరంగా మాట్లాడటం జరిగిందన్నారు. ఇది ఏమాత్రం క్షమించడానికి వీలులేదన్నారు. తన తప్పును తెలుసుకొని ఇప్పటికే అమిత్ షా రాజీనామా చేసి ఉండాలని అయితే ఇప్పటికీ



ఆయన ఆ పదవిలో కొనసాగుతున్నారు అంటే ఇంతకు మించిన నేరం మరొకటి లేదన్నారు. దేశంలోని అన్ని వర్గాల ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని అందరికీ సమన్యాయం జరగాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పరితపించారని తెలిపారు. ప్రపంచ మేధావిగా గుర్తించబడి అతిపెద్ద రాజ్యాంగాన్ని అందించిన మా మహానుభావుడుని అవమానకరంగా మాట్లాడటం క్షమించరాన్ని నేరమన్నారు. ఇప్పటికైనా అమిత్ షా రాజ్యాంగ నిర్మాత పట్ల తాను చేసిన తప్పును సరిదిద్దుకోవడానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. అంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. పిసిసి పిలుపుమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద చేపట్టిన ఈ నిరసన విజయం విజయవంతం అయ్యిందని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని తిరిగితే సరిపోదని దానిని రచించిన అంబేద్కర్ ఆశయాలను అర్థం చేసుకొని ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. నేడు బిజెపి అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి సొంత రాజ్యాంగాన్ని అమలకు ప్రయత్నించడం ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే సరైన గుణపాఠం చెబుతారని చెప్పారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద చర్యలకు ఇది పరాకాష్ట అని అన్నారు. భారతదేశం అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకుని ఆయన స్పూర్తితో ముందుకు వెళుతోందన్నారు. కానీ బిజెపి మనువాద సిద్ధాంతాన్ని అనుసరిస్తూ అమలు చేయాలని చూస్తోందని విమర్శించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్, సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ వెంకటాచలపతి, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ దామోదర్ రెడ్డి, గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజ, ఎస్సీ విభాగం కన్వీనర్ బోయిన నరేంద్ర, బీసీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బయలు గోపి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లా అధ్యక్షుడు శివ బాలాజీ, రేణిగుంట మండల అధ్యక్షుడు రాహుల్ బోస్, బీసీ విభాగం మాజీ అధ్యక్షుడు చిరంజీవి, దామినేడు రాజా, తిరుపత నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గొడుగు చింతల గోపి, ప్రధాన కార్యదర్శి తలారి గోపి తదితరులు పాల్గొన్నారు.

# పెరియార్‌కు ఘన నివాళులు



**వి.కోట, మేజర్ న్యూస్:** దక్షిణ భారతదేశ పులిబిడ్డ..ఆత్మ గౌరవ శిఖరం..హేతువాది... సంఘసంస్కర్త... పెరియార్ రామస్వామి 50 వ వర్ధంతి కార్యక్రమాన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు.వారు మాట్లాడుతూ పెరియార్ రామస్వామి అస్పృశ్యత, అంటరానితనం నిర్మూలనపై పోరాటం చేశారన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థతో మనుషుల్ని విభజించిన మనుధర్మాన్ని మంట గలపాలన్న ఆదేశాల్ని పౌరులు తూచ తప్పకుండా ఆచరించాలన్నారు. అగ్రకులంలో జన్మించిన ఆయన అణగారిన వర్గాలు,మహిళల అభ్యున్నతి కోసం ఆయన నిరంతరం పోరాడిన తీరు వెలకట్టలేనిదన్నారు. మూడ విశ్వాసంతో అజ్ఞాన అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న సమాజాన్ని ఆయన తప్పు పట్టారు.శాస్త్రీయ వాదంతో ముందుకు పోవాలని సూచించారన్నారు. దేవుడు.. దెయ్యం...మంత్రం..తంత్రం...లాంటి మూఢ విశ్వాసాలకు జనులు దూరంగా ఉండాలని...వాటి నిర్మూలన కోసం అలుపెరుగుని పోరాటం చేసిన దీరోదత్తుడు..గొప్ప హేతువాదని కొనియాడారు. మాతృభాష రక్షణకు ఆయన సాగించిన ఉద్యమం దక్షిణ భారతదేశానికే..స్ఫూర్తిదాయకమని గుర్తు చేసుకున్నారు.కుల వృత్తుల వల్లే దళిత,బడుగు వర్గాలను సమాజం చిన్న చూపు చూస్తోందని... వాటిని విడనాడి గౌరవప్రదమైన పనులు చేసుకుని బతకాలని ఆయన సూచించిన మార్గంలో పయనించాలన్నారు.ఆయన ఆశయాన్ని ప్రతి పౌరుడు నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాల్ని పూర్తిస్థాయిలో నెరవేర్చిన నాడే నిజమైన నివాళుని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మూడ విశ్వాసాల నిర్మూలన సంఘం నాయకులు గిరిబాబు, దళిత నేతలు దొరస్వామి, శివరాం, గణపతి, శ్రీనివాసులు, సురేంద్ర, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నెల్లూరు జిల్లా వారికి సీనరీ చార్జెస్ ఉచితంగా అందించాలి

### - ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ

**తడ మేజర్ న్యూస్:** ఉమ్మడి నెల్లూరు జిల్లా జిల్లాపరిషత్ కార్యాలయం నందు జరిగిన వ్యవసాయ, మత్స్య, పశు సంవర్ధక, ఉద్యానవన, సీడ్స్ శాఖలపై మంగళవారం జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ్ శ్రీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గం నందు ఉమ్మడి చిత్తూరు జిల్లా తొట్టంబేడు మండలం తంగేడు పాలెం నందు మెటల్ కొనుగోలు చేసేందుకు సీనరీస్ చార్జీల కింద 750 రూపాయలు ఉమ్మడి నెల్లూరు జిల్లా రాయల్టీ కి కట్టవలసి వస్తుందని, కానీ చిత్తూరు జిల్లా వారికి ఈ సీనరీ చార్జెస్ ఉచితంగా అందిస్తున్నారని అదేవిధంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా వారికి కూడా



ఉచితంగా అందించాలని కోరారు. అంతే కాకుండా సూళ్లూరుపేట నియోజక వర్గంలో పలు వెటర్నరీ హాస్పిటల్ లో సిబ్బంది కొరకగా ఉందని పూర్తిస్థాయిలో అన్ని శాఖలలో అధికారులు నియమించాలని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని ఎమ్మెల్యే విజయ శ్రీ కోరారు.

# క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన ప్రార్థన మందిరాలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ప్రధాన చర్చిలలో క్రిస్మస్ వేడుకలకు సిద్ధమయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా ప్రధాన చర్చలలో విద్యుత్ దీపాలతో ముస్తాబయింది. కార్వేటినగరం మేజర్ పంచాయతీ బాలగుంట వద్ద వెలిసిన బేతేలు షారోన్ చర్చి, కొల్లాగుంట వద్ద బ్రిటిష్ కాలంలో నిర్మించిన సిఎస్ఐ చర్చి విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేశారు. చర్చిలు విద్యుత్ దీపాలను కంతో సుందరంగా అలంకరించారు.

# శ్రీ వారిని దర్శించుకున్న సినీ నటుడు రావు రమేష్



**తిరుమల, మేజర్‌న్యూస్:** వెంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ సినీ నటుడురావు రమేష్ దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# భూమిలేని నిరు పేదలకు భూములు పంచండి




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి మండలం అమ్మ చెరువు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న 150 ఎకరాలు ప్రభుత్వ భూమిని పేదలకు పంచి పెట్టాలని సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు అధికారులను కోరారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. వందవాసి నాగరాజు రెవెన్యూ సమస్యలపై అధికారులను, కూటమి నేతలను నిలదీశారు. సమస్యలను పరిష్కరించలేని సదస్సుల వల్ల ప్రజా ధనం వృథా తప్ప. ప్రయోజనమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమ్మ చెరువు గ్రామ రెవెన్యూ లెక్క దాఖలా సర్వే నెం.1లో 150 ఎకరాల ప్రభుత్వ అనాధీన భూమి ఉన్నా పేదలకు ఎందుకు పంచి పెట్టడం లేదని నిలదీశారు. అదేవిధంగా సర్వే నెం.9 నుంచి 11వరకు ఉన్న 7 ఎకరాలల్లో స్థానికేతరుల పట్టాలను ప్రభుత్వం రద్దు చేసినా. ఇప్పటికీ ఆ భూములు వారి ఆధీనంలోనే ఉన్నాయని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అమ్మ చెరువు పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను పేదలకు రెండేసి ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శ్రీనివాసులు. ఆదినారాయణ. పెంచలయ్య పాల్గొన్నారు.

# మండలంలో తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ



**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో 197 రామాపురం సచివాలయాన్ని, అంగన్వాడి, ఆరోగ్య కేంద్రాన్ని మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి అకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పలు రకాల సూచన ఇవ్వడం జరిగింది. ఆయా శాఖల సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. సచివాలయంలో అన్ని సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు ఉండాలని సూచించారు. అలాగే రామాపురం ఆరోగ్య కేంద్రాన్ని, తనిఖీ చేయగా, వైద్య బృందంతో ప్రజలకు నాణ్యమైన వైద్యము అందించాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

# క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** క్రిస్మస్ వేడుకలను శ్రీకాళహస్తి నియోజకవర్గం క్రైస్తవ సోదరులు సంతోషంగా నిర్వహించుకోవాలని కాంగ్రెస్ నాయకులు డా.బత్తయ్య నాయుడు ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవులందరికీ ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణీయమని, క్రీస్తు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ పయనిస్తూ మంచి జీవితాన్ని అవలంభించాలని ఆయన కోరారు.

# గోరంట్ల శ్రీనివాసరావుకు ఘన సన్మానం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** సంచార జాతుల అభివృద్ధి మండలి రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావుకు ఘనసన్మానం చేశారు. మంగళవారం చిత్తూరు నగరంలోని ఓబనపల్లి గ్రామంలోని చిత్తూరు జిల్లాడిఎన్టి సెక్రటరీ రాజ స్వగృహానికి విచ్చేసిన గోరంట్ల శ్రీనివాసరావుకు ఆ సంఘం సభ్యులు ఘన సన్మానం చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ సంచార జాతుల అభివృద్ధి మండలి అభివృద్ధికి, ఇతర సామాజిక సేవ కార్యక్రమాలలో విశేష సేవలు అందించినందుకు గాను ఈనెల 28న ఏషియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రొట్ట లక్ష్మీ, రాష్ట్ర కోశాధికారి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కటారి రవీంద్రనాద్, రాష్ట్ర ఉప కార్యదర్శి వూటు కోట వెంకటరమణ, కోలా ప్రభాకర్, చిత్తూరు జిల్లా డిఎన్టి సెక్రటరీ రాజ, తోట ఈశ్వర్చి, జిల్లా డిఎన్టి కోశాధికారి గంగయ్య,, మహిళలు తిరుపతి జిల్లా అధ్యక్షురాలు నిరోషా, తోట ధనలక్ష్మి, స్రవంతి సులోశన, సదుం మహేంద్ర, డిఎన్టి సభ్యులు గౌరవనీయులైన బిజెపి చిత్తూరు జిల్లా అధ్యక్షులు అట్లూరి శ్రీనివాసరావు, బిజెపి నాయకులు రవి పాల్గొన్నారు.



# పెద్దఈటిపాకం సమీపంలో రేషన్ బియ్యం పట్టివేత

## మినీ టెంపోతో సహా మూడున్నర టన్నుల బియ్యం స్వాధీనం




**పుత్తూరు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సత్యవేడు మండలం పెద్దఈటిపాకం గ్రామానికి సమీపంలో మినీటెంపో వ్యాన్లో అక్రమంగా తరలిపోతున్న మూడున్నర టన్నుల రేషన్ బియ్యాన్ని శ్రీసిటీ పోలీసులు పట్టివేశారు. శ్రీసిటీ డీఎస్పీ పైడేశ్వరరావు సూచనల మేరకు సీఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్సై హరిప్రసాద్ పోలీస్ బృందం మంగళవారం తెల్లవారుజామున సత్యవేడు టు వరదయ్య పాలెం మెయిన్ రోడ్లో పెద్దఈటిపాకం వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ నేపథ్యంలో పోలీసులు మినీ టెంపోవ్యాన్ ఆపి తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యం బయటపడింది. బియ్యం తరలింపుకు సంబంధించి రికార్డులు లేకపోవడంతో మినీవ్యాన్తో సహా రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఇందుకు సంబంధించి పెద్ద ఈటిపాకం గ్రామానికి చెందిన ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం, మినీ టెంపో వ్యాన్ను శ్రీసిటీ పోలీస్ స్టేషన్కు తరలించారు.టెంపో వ్యాన్లో మూడున్నర టన్నులకు సంబంధించి 77 బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్టు ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటికే ఒకరిని అదుపులోకి తీసుకున్నామని,పరార్లో ఉన్న ముగ్గురిని త్వరలోనే పట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు. రేషన్ బియ్యాన్ని సంబంధిత రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై హరిప్రసాద్ చెప్పారు. ఇటీవల కొల్లడం గ్రామంలో అక్రమంగా దాచి ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని సంబంధిత నిందితులను అరెస్టు చేయడంతో పాటు కోర్టులో హాజరపరిచి రిమాండ్‌కు తరలించారు.

# సంక్రాంతి కానుకగా ఐఆర్ వెంటనే ప్రకటించాలి

## ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. బాలాజీ డిమాండ్




**పుత్తూరు, మేజర్ న్యూస్:** ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే ఐఆర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని, ఆరు నెలలు గడిచిపోయినా ఇంతవరకు 12వ పిఆర్సి కు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, సంక్రాంతి కానుకగా 30 శాతం మధ్యంతర భృతి (ఐఆర్) వెంటనే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ బాలాజీ డిమాండ్ చేశారు. మంగళవారం పుత్తూరులోని స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల (ప్రధాన) నందు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు దొరస్వామి అధ్యక్షతన ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లుకు రావలసిన 2500 కోట్లు రూపాయలు ఆర్థిక బకాయిలు విడుదలకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగరాజు దొరస్వామి మాట్లాడుతూ ఏకీకృత సర్వీసు రూల్స్ అమలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జూనియర్ కాలేజీలలో 40 శాతం జూనియర్ లెక్చరర్ల ప్రమోషన్లు టీచర్లకు ఇవ్వాలని, హై స్కూల్ ప్లస్ లను కొనసాగించి రెగ్యులర్ ప్రాతిపదికన ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం విజయ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధ నేతర పనులు ఏమీ లేకుండా బోధన కే పరిమితం చేయాలని, ఆంగ్ల మీడియంలో పాటు సమాంతరంగా తెలుగు మీడియంను కూడా కొనసాగించాలని, ప్రస్తుత పాఠ్యపుస్తకాలను ఎస్సీఈఆర్టీ సమీక్షించి క్షేత్రస్థాయికు అనుగుణంగా ఉపయోగకరంగా పాఠ్యపుస్తకాలను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తేజో మూర్తి , శివ కుమార్, క్రీడా కన్వీనర్ చెన్నకేశవులు, అకడమిక్ కన్వీనర్ శ్రీరాములు, జిల్లా కార్యదర్శి గజరాజన్, జిల్లా నాయకులు గురప్ప, కరణం గిరిబాబు, రాజేంద్రన్, తులసీరామ్, నాగరత్నం, మాధవి తదితరులు పాల్గొన్నారు.

# శ్యామసుందరపురంలో 9 మద్యం బాటిల్ పట్టివేత



**వాకాడు మేజర్ న్యూస్:** వాకాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ బృందం అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దుకాణాల దాడుల్లో గ్రామంలోని శ్యామసుందరిపురంలో కొండాపురం అంకమ్మ వద్ద తొమ్మిది మద్యం బాటిల్‌లను పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. వాకాడు ఎక్సైజ్ సీఐ ప్రసాద్ వివరాలు మేరకు కోట మండలం ఏఎస్ఆర్‌పురం గ్రామంలో మంగళవారం స్థానికుల సమాచారం మేరకు ఎక్సైజ్ సీఐ ప్రసాద్ బృందంతో వెళ్లి ఏఎస్ పురం గ్రామంలో బెల్ట్ షాపు అక్రమంగా నిర్వహిస్తున్న కొండాపురం అంకమ్మ వద్ద 9 మద్యం బాటిల్‌లను ఎక్సైజ్ సీఐ ప్రసాద్, గూడూరు స్క్వాడ్‌లు కలిసి పట్టుకున్నారు. కేసు నమోదు చేసే అరెస్ట్ చేశారు. ఈ దాడుల్లో గూడూరు స్క్వాడ్ సీఐ బాలకృష్ణ, పి.వెంకటేశ్వర్లు, రమణయ్య,సిబ్బంది ఉన్నారు.

**డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన...** కోట మండలంలోని విద్యానగర్ ఎన్.బి.కె.ఆర్ సైన్స్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో విద్యార్థులకు వాకాడు ఎక్సైజ్ సీఐ ప్రసాద్ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ డ్రగ్స్‌పై అనార్ధాలు వల్ల కలిగే నష్టాలు గురించి ఆయన పూర్తిస్థాయిలో వివరించారు, విద్యార్థులు దశలోనే చదువు పట్ల ఆశక్తితో చదవాలని ఉన్నత శిఖరాలను అందుకోవాలన్నారు. ఎవరైనా ప్రలోభాలు పెడితే తమ దృష్టికి తీసుకురావాలనన్ని ఎక్సైజ్ సీఐ ప్రసాద్ కోరారు. ఈ సమావేశంలో గూడూరు స్క్వాడ్ సిఐ బాలకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాలేజీ స్టాప్, సిబ్బంది, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

